


16వ పేజీలో...

## వామనావతారంలో భక్తులను దీవించిన భద్రాద్రి రామయ్య

-అబ్బురపరిచిన సాంస్కృతిక కార్యక్రమాలు
-నేడు పరుశురామవతారంలో దర్శనమివ్వనున్న రాముడు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

సోమవారం 18, డిసెంబర్ 2023 | 16 పేజీలు




2లో..

## సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు జరిగేనా?

కొత్తగూడెం, ప్రభాతవార్త: "తెలంగాణ కొంగు బంగారం... సిరుల వేణి సింగరేణి తల్లి... నల్లబంగారు గనుల మా తల్లి... ఈ సింగరేణి" అంటూ సింగరేణి తల్లిని ఎంత పొగిడినా చాలదనే చెప్పాలి. ఎందుకంటే ప్రత్యక్షంగా 40 వేల మంది, అంతేకంటే ఎక్కువనే, పరోక్షంగా కూడా వేల మందికి ఉపాధిని కల్పిస్తున్న సింగరేణి సంస్థకు సంబంధించిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరుగుతాయా లేదా అనే విషయం తేలాల్సి ఉంది. అయితే నూతనంగా బాద్యతలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడే ఎన్నికలు నిర్వహించవద్దని, పార్లమెంట్ ఎన్నికలు జరిగిన తర్వాత

- ఎన్నికలు ఆపాలని పిటీషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- సందిగ్ధంలో కార్మికులు, కార్మిక సంఘాలు
- గనులపై కార్మిక సంఘాల ప్రచార జోరు
- నేడు గుర్తింపు ఎన్నికలపై హైకోర్టులో చర్చ



## పాలేరు అభివృద్ధిపై నేడు మంత్రి పొంగులేటి సమీక్ష

ఖమ్మం, ప్రభాతవార్త

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 7 గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాంగ్రెస్ నాయకులు,



2వ పేజీలో...

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలి

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



16వ పేజీలో...



2లో..

భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ

## ప్రణాళికలు రూపొందించాలి

- చేసిన అభివృద్ధి పనుల పురోగతిపై నివేదికలు తయారు చేయండి
- పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి
- జిల్లాకు సంబంధించి ఎలాంటి సమస్యలు రావద్దు
- భద్రాద్రి దేవస్థాన, పట్టణ అభివృద్ధి ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- విలీన పంచాయతీలు తిరిగి కలిపేందుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చిస్తాం
- జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమావేశమైన మంత్రి తుమ్మల

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఐటీసీ విశ్రాంతి భవనంలో జిల్లా సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు, భద్రాచలం అభివృద్ధికి బీపీఎల్ ద్వారా సీఎస్ఆర్ నిధులు కేటాయింపు, సీతమ్మసాగర్,, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు నిధులు మంజూరు, భూ సేకరణ, పోడు సమస్య, జిల్లాలో శాంతి భద్రతలు

## చెట్లను నరికి బొగ్గులు తయారీ

లారీల ద్వారా ఇతర రాష్ట్రాలకు రవాణా



8వ పేజీలో...

## సుక్మా జిల్లాలో ఎదురుకాల్పులు

- సబ్ ఇన్‌స్పెక్టర్‌మృతి
- కానిస్టేబుల్‌కి గాయాలు
- జేగురుగొండ పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన



2వ పేజీలో...

# సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు జరిగేనా.?

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించాలని హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. అయితే ఈ విషయంపై సోమవారం అనగా ఈ నెల 18వ తేదీన హైకోర్టులో వాదోపవాదనలు అనంతరం తీర్పు వెలువడనుంది. ఎన్నికలు జరగాలా.. ఆపాలా అనే విషయం క్లారిటీ కానుంది.. అయితే అసలు ఎటూ తేలకపోవడంతో కార్మికులు, కార్మిక సంఘాలు సందిగ్ధంలో పడ్డాయి. అయినా కానీ కొన్ని కార్మిక సంఘాల నాయకులు గనులు, డిపార్ట్‌మెంట్‌లు, వర్కుషాపులు, పని ప్రదేశాల్లో ప్రచారం చేస్తున్నారు. అయితే బొగ్గుబావులపై ఎన్నికల సందడి కనిపించడం లేదు. అయితే చాలా వరకు గుర్తింపు ఎన్నికలు నిలిపివేస్తారనే తెలుస్తోంది.

**– సింగరేణిలో 'గుర్తింపు' జరిగేనా.?**

సింగరేణి సంస్థలో ఈ నెల 27వ తేదీన జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలు అసలు జరుగుతాయా.? మళ్లీ నిలిచిపోతాయా.? అంటూ కార్మికులు సందిగ్ధంలో పడ్డారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా కొనసాగిన టీబీజీకేఎస్ కాలపరిమితి ముగియగానే ఎన్నికలు నిర్వహించాలని ఏఐటీయూసీ కార్మిక సంఘం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపద్యంలో కోర్టు ఆదేశాలతో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఇప్పటికే నాలుగైదు సార్లు వాయిదాలు పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ ఏడాది అక్టోబర్ 19న గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ శ్రీనివాసులు సింగరేణిని ఆదేశించారు. సింగరేణి యాజమాన్యం తెలంగాణ సాధారణ ఎన్నికలు జరుగుతున్న నేపద్యంలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించలేమని కోర్టును ఆశ్రయించారు. దీంతో డిసెంబర్ 27వ తేదీన గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటికే 14 కార్మిక సంఘాలు నామినేషన్లు దాఖలు చేసిన విషయం కూడా తెలిసిందే. ఈ ఏడాది నవంబర్30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరిగి డిసెంబర్ 3వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్‌లోని ఆర్ఎల్‌సీ కార్యాలయంలో డీవైసీఎల్‌సీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 13 కార్మిక సంఘాల నాయకులు సింగరేణి అధికారులతో నిర్వహించిన సమావేశంలో కోర్టు ఆదేశించిన విధంగా ఈ నెల 27వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

**– ఎన్నికలు ఆపాలని హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది రోజులు కూడా కాకముందే ఐఎన్‌టీయూసీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సింగరేణి గుర్తింపు సంఘంగా ఎన్నికల్లో గెలుపొందాలంటే ఇప్పటికిప్పుడు అయ్యే పనికాదని, కొంత సమయంతీసుకొని ఎన్నికలకు వెళ్తే బాగుంటుందని, సింగరేణిలో కూడా ఐఎన్‌టీయూసీని గెలిపించుకోవాలంటే ఎన్నికలను ఆపాలనే కుట్ర పన్నుతున్నారనే ఆరోపణలు కూడా కార్మికుల్లో వెల్లువెత్తుతున్నాయి. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అప్పటికప్పుడే సింగరేణి ఎన్నికలు నిర్వహించవద్దని ఏదో ఒక సాకులు చూపించి హైకోర్టు నుంచి మళ్లీ స్టే తెచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు ఉదాహరణే 2017లో జెన్కోలో జరగాల్సిన గుర్తింపు సంఘం ఎన్నికలు మూడు నాలుగు రోజుల ముందుగానే కోర్టు నుంచి స్టే తెచ్చుకొని నిలిపివేసిన విషయాన్ని కూడా కార్మికులు గుర్తు చేసుకుంటున్నారు. ఐఎన్‌టీయూసీకి క్యాడర్, సరైన నాయకులు లేకపోవడంతో కొంత సమయం తీసుకొన వేరే కార్మిక సంఘం నుంచి నాయకులను డంప్ చేసుకొని అప్పుడు ఎన్నికలకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

**– నేడు గుర్తింపు ఎన్నికలపై హైకోర్టులో చర్చ**

సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు వాయిదా వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయించి పిటీషన్ దాఖలు చేసింది. దీంతో ఈ నెల 18వ తేదీన ఈ అంశంపై కోర్టులో వాదోపవాదనలు జరిగిన తరువాత తీర్పు వెల్లడించనుంది. 18వతేదీ తర్వాత గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతాయా లేదా అనే విషయం ఒక కొలిక్కి రానుంది. గుర్తింపు సంఘం ఎన్నికలపై ఏ విషయం తేలకపోవడంతో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఏర్పాట్లు జరగడం లేదు. అదే విధంగా ఎన్నికల ఉత్సాహం కార్మిక సంఘాలు, కార్మికుల్లో కనపడటం లేదని పలువురు చెప్పకనే చెప్తున్నారు.

# సుక్మా జిల్లాలో ఎదురుకాల్పులు

**చర్ల, ప్రభాతవార్త :**



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య నిత్యం పోరు సాగుతుంది. దండకారణ్యంలో మావోయిస్టుల అణచివేత లక్ష్యంగా అక్కడ పోలీసులు వరుస కూంబింగ్ చేపడుతున్నారు. మావోయిస్టులే లక్ష్యంగా ముందుకు కదులుతున్న భద్రతా బలగాలకు అక్కడక్కడా మావోలు తారసపడడంతో ఎదురుకాల్పులు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ఆదివారం సుక్మా జిల్లా జేగురుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని బెద్ర క్యాంపు నుండి ఉర్సంగల్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన పోలీసులకు మావోయిస్టులు తారస పడడంతో మావోలకు భద్రతా బలగాల నడుమ ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి మృతిచెందగా రాము అనే జవాన్‌కు గాయాలయ్యాయి. గాయపడిన జవాన్‌ను భద్రతా బలగాలు హుటాహుటిన హెలికాప్టర్ సాయంతో వైద్య చికిత్సల కోసం తరలించారు. కాల్పుల ఘటనలో ఆ ప్రాంతానికి మరింత మంది బలగాలను తరలించారు. పోలీసు ఉన్నతాధికారులు కాల్పుల విరమణ అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంత ఓవారిని అదుపులోకి తీసుకున్నారు. జేగురుగొండ పోలీసులు కాల్పులకు పాల్పడ్డ మావోయిస్టుల కోసం సీఆర్‌పీఎఫ్ కోబ్రా డిస్ట్రిక్ ఫోర్స్ (డీఆర్జీ) పోలీసులు విస్తృతంగా కూంబింగ్ కొనసాగిస్తున్నారు.

# ఆపదలో ఉన్న పూర్వ విద్యార్థులకు సహాయమే లక్ష్యంగా స్వాన్

***నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త***

నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యారుర్థులు ఎవరైనా ఆపదలో ఉంటే ఆర్థికంగా, సామాజికంగా సహాయ సహకారాలను అందించాలనే లక్ష్యంతో స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి" స్వాన్ " అనే సంస్థను ఏర్పాటు చేస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు మామిళ్ళ సత్తిరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఉరుకులు పరుగుల జీవితంలో ఎంతో మంది ఆర్థికంగా సామాజికంగా నష్టపోతున్నారని తాను చదువుకున్న పాఠశాలలోని పూర్వ విద్యార్థులు ఎవరు కూడా ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా తన వంతుగా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పూర్వ విద్యార్థులందరినీ ఏకం చేసి ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సంస్థలో సభ్యులుగా చేరిన వారికి సాధ్యమైనంత మేరకు ఆర్థిక సహాయం అదేవిధంగా వారి పిల్లల ఉన్నత చదువులకు ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం మరే ఇతర సహాయ సహకారాలు కావాలన్నా తన అనుభవంతో కూడిన సలహాలు, సూచనలు అందించనున్నట్లు తెలిపారు.పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోట చేరి తమ ఐక్యతను చాటుకున్నట్లయితే సభ్యుల సమస్యలకు పరిష్కారాలు లబించి ఆ సంఘంలోని సభ్యులందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## పాలేరు అభివృద్ధిపై నేడు మంత్రి పొంగులేటి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

అందుబాటులో ఉంటారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగే పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. తదనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు మంత్రి తన క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటారని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పరిస్థితులు, ఆంధ్రలో కలిసిన 5 గ్రామపంచాయతీలు తిరిగి తెలంగాణ విలీన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఎస్పీ డా.వినీత్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. భద్రాద్రి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పనులు వాటి పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి నివేదికలు రూపొందించాలని తెలిపారు. జిల్లాకు సంబంధించి శాంతి భద్రతలు, రెవెన్యూ, గోదావరి, ఇసుక రవాణా, వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనలను ఈ సీజన్‌లో పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు, పోడు భూములు, భూ సమస్యలు, అన్ని శాఖల పెండింగ్ పనులు, మధ్యలో ఆగిపోయిన పనులు సత్వరమే పూర్తి చేయాలని తెలిపారు. పరిపాలనలో నిర్లక్ష్యం, అలసత్వం, అవకతవకలకు తావులేకుండా ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అన్ని శాఖలను బలోపేతం చేయాలని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు గిరిజన ప్రాంతమని, గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్న జిల్లా అని ప్రభుత్వం చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలపాలని మంత్రి స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణ అభివృద్ధికి ఐటీసీ నుండి సీఎస్ఆర్ నిధులను ప్రతి ఏటా రూ.2.5 కోట్లు జిల్లా కలెక్టర్ అందజేయాలని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి మన రాష్ట్రంలో విలీనం చేయడానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. భద్రాచలం అభివృద్ధిలో ఐదు పంచాయతీలు చాలా కీలకమని తెలిపారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి ఎలాంటి సమస్యలు రావద్దని, రామాలయం అభివృద్ధితో భద్రాచలం పట్టణ అభివృద్ధికి పట్టణంలోని రహదారులను,డివైడర్‌లను ఏర్పాటు తదితర ఏర్పాట్లుకు ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు.

## టాలెంట్ టెస్ట్‌లతో విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుంది

***కోదాడరూరల్ డిసెంబర్ 17 ప్రభాతవార్త***



పాఠశాలస్థాయిలో విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకు,వారికి పోటీ పరీక్షలపై అవగాహన పెంచేందుకు టాలెంట్‌టెస్ట్‌లు ఉపయోగపడతాయని కోదాడ పట్టణ సిఐటియు రాము,ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు మేకల శ్రీనివాసరావు,ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజీ చైర్మన్ వడ్డె రాజేష్‌లు అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కోదాడ పట్టణంలో ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజీలోటాలెంట్‌టెస్ట్ నిర్వ హించారు. ఈటాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను వారు విడుదల చేసి అనంతరం మాట్లాడారు. 10వ తరగతిలో విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉంటాయని, వాటిని ఏ విధంగా రాయాలి అనే అంశంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి టాలెంట్‌టెస్ట్‌లు ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్య క్రమంలో చేపూరి కొండలు, మామిడిరామారావు, తమ్మనబోయిన నరేష్, మనోహర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

## సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధి డిమాండ్...



**తల్లాడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

జనాభాలో 23 శాతం ఉన్న మున్నూరు కాపులు రాజకీయం వెనుకబడి పోయారని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వల్లాల ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం తల్లాడలో మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమం మండల అడహక్ కమిటి కన్వీనర్ దాలంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు ఏ పార్టీలో ఉన్నా సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. మున్నూరు కాపు పిల్లలు ఆర్థికంగా ప్రగతి సాధించడంతో పాటు చదువులో రాణించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. మున్నూరు కాపులు ఏ పార్టీలో ఉన్నా రాజకీయాలను పక్కన పెట్టి ఐక్యతగా సంఘం కోసం పనిచేయాలని కోరారు. అయితే జనాభాలో 23 శాతం ఉన్నంత మాత్రాన ఉన్నత పదవులు ఎలా వస్తాయని మున్నూరు కాపులే వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు వనంలో ఆట పాటలతో గడిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, గురిజాల వెంకటయ్య, గద్దె వీరభద్రం, నర్స య్య, ప్రసాద్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, వాడవల్లి నాగేశ్వరరావు, గోవిందు శ్రీనివాసరావు, డి. వెంకటలాల్, కె. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### పట్టణ అధ్యక్షుడిగా నల్లగట్ల నాగేశ్వరరావు...

తల్లాడ పట్టణం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నల్లగట్ల నాగేశ్వరరావు ఎంపికయ్యారని అడహక్ కమిటి కన్వీనర్ డి. శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక వనంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిగా పరుచూరి లక్ష్మయ్య, కోసూరి వేలాద్రి, కోటగిరి ప్రవీణ్, చలమాల రాధాకృష్ణ, పగడాల వెంకటేశ్వర్లు ఎన్నుకున్నట్లు తెలిపారు.

# గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడిగా బొగ్గుల వెంకట్రామిరెడ్డి ఎన్నిక

**తల్లాడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సహాయక ఇంజనీర్లు అండ్ వర్క్ ఇన్స్పెక్టర్ల సంఘం రాష్ట్ర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొగ్గుల వెంకట రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా జి. వెంకయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మహౌసింగ్‌కి ప్రాధాన్యం ఇస్తూ పేదలకు నీడ కల్పించుటకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వటం సంతోషం, గృహ నిర్మాణ శాఖా మంత్రిగా ఖమ్మం జిల్లా నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహించటం మాకు గర్వకారణంగా ఉందన్నారు. మా హౌసింగ్ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తాని ఆశిస్తున్నట్లు తెలిపారు.





# తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా



పెసర ప్రభాకర్ రెడ్డి ఎంపిక

**కామేపల్లి,డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. దీనిలో తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించిన అనంతరం తెలంగాణ బయోలాజికలన సైన్స్ ఫోరం రాష్ట్ర కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యోక్షులుగా పెసర ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం వి. చారి రాష్ట్ర కోశాధికారిగా రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయారు. వీరికి తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా కమిటీ సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పెసర ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానం లను ఆమోదించారు. 10వ తరగతి సైన్స్ పరీక్షలలో భాగంగా ఫిజికల్ సైన్స్ మరియు బయోలాజికల్ సైన్స్ పరీక్షలను వేరు వేరు రోజుల లో నిర్వహించాలని, ఫిజికల్ సైన్స్ మరియు బమోలాజికల్ సైన్స్ పరీక్షల మార్కులు గ్రేడ్ లను వేర్వేరు గా చూపిచాలని, 10వ తరగతి ఫిజికలన సైన్స్ మరియు బయోలాజికలన సైన్స్ మార్కులను 100కు పెంచాలని, అన్ని జిల్లాల్లో గల డిఎస్ఓ లను జిల్లా స్థాయి సెక్టోరియల్ అధికారులు గా గుర్తించాలని, ఎన్ఇపి 2020లో సూచించిన విధంగా ప్రభుత్వం సబ్జెక్ట్ ఫోరమ్‌లను బలోపేతం చేయాలని, ప్రభుత్వం విద్యాశాఖ లు రాబోయే రోజుల్లో డిపార్ట్మెంట్ కు అవసరమైన శిక్షణలు కాకుండా ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణలు మాత్రమే నిర్వహించాలని తీర్మానించారు అదే విధంగా రాష్ట్ర కమిటి ని ఇంకా విస్తరించి, 33 జిల్లాల నుండి చురుకుగా పనిచేసే జీవశాస్త్ర ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పెసర ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ కింది శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం వి.చారి రాష్ట్ర కోశాధికారి రామకృష్ణ, రిసోర్స్ గ్రూప్ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, సభ్యులు సంజీవ్ కుమార్, తాజ్ బాబు, ఉపాధ్యక్షులు మాణిక్య రెడ్డి, అక్బర్, శ్యామ్ సుందర్, పవిత్ర, సహాయ కార్యదర్శులు శ్రీధర్, గోవర్ధనమణి పాల్గొన్నారు.

# అనాథాశ్రమంలో అన్నదానం



**గంగారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

పుట్టినరోజు వేడుక సందర్భంగా అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ సామాజిక స్పూర్తిని చాటుకున్నారు. గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన పల్లె హిమ అనే బాలిక పుట్టినరోజును పురస్కరించుకొని ఇంటి వద్ద వేడుకల నిర్వహణ తర్వాత ఆమె కుటుంబ సభ్యులు నేరుగా అనాథాశ్రమానికి వెళ్లారు. మాతృభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సంపేటలో నిర్వహిస్తున్న అనాథాశ్రమంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శ్రమంలోని చిన్నారులు హిమకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఐనవోలు, డిసెంబర్17,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం ద్వారా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని జిఎంపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలో భాగంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సుప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.ఆటోపై ఆధారపడి ఎంతోమ ంది డ్రైవర్లు తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు.

# నేరాలు-దారుణాలు

## బస్సును ఢీ కొట్టిన టిప్పర్



**కల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చెన్నూరు - లింగాల గ్రామాల మధ్య ఉన్న వాగు వద్ద మధిర నుంచి కల్లూరు వైపు వస్తున్న ఆర్టిసి బస్సుకు ముందు గేదెలు అడ్డు రావడంతో డ్రైవర్ బ్రేకులు వేయటం వలన వెనుక నుంచి వస్తున్న టిప్పర్ అతి వేగంగా అజాగ్రత్తగా బస్సును ఢీకొట్టడంతో ఆదివారం ప్రమాదం జరిగింది. ఈ విషయమై బస్సు డ్రైవర్ గౌస్ ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రఘు తెలిపారు.

# శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో పూజలు



**తల్లాడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

తల్లాడలో శ్రీ మహాగణపతి సుబ్రహ్మణ్య స్వామి మందిరంలో చతుర్థ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుండి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గం. 6.45లకు మంగళ వాయిద్యాలతో కార్యక్రమం ప్రారంభం కాగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు యాసా ప్రసాద్ వెల్లడించారు.

# ఊట్కూర్ లో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం సర్పంచ్ కొడెం సులోచన

**కామేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ఊట్కూర్ గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. డి ఎం ఎఫ్ టి నిధులు రూ.12 లక్షలతో మూడు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. తొలుత బీసీ లెనిన్ నగర్ కాలనీ లో రెండోవ లైన్ లో సీసీ రోడ్డు ను రూ. 4 లక్షలతో నిర్మాంచడం జరిగింది. సోమ, మంగళవారాల్లో మిగిలిన రెండు రోడ్ల నిర్మాణ పనులు కూడా పూర్తిచేయనున్నట్లు సర్పంచ్ కొడెం సులోచన, ఎంపీటీసీ ఏపూరి హేమమాలిని, ఉప సర్పంచ్ ఏపూరిలతాదేవి తెలిపారు. రహదారి నిర్మాణం కు కృషిచేసి ఇబ్బందులను తొలగించిన ప్రజా ప్రతినిధులకు లెనిన్ నగర్ వాసులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.








## బూర్గంపహాడ్‌లో రోడ్డు ప్రమాదం

**-వ్యక్తికి తీవ్రగాయాలు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని పల్లి బంజర చెక్‌పోస్టు వద్ద ఆదివారం మధ్యాహ్నం డీసీఎం వ్యాన్ బైక్‌ను వేగంగా ఢీ కొనడంతో బైక్‌పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం 2007 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ శ్రీరామ్ (ప్రస్తుతం ఓఎస్డీ ఆఫీసులో పనిచేస్తున్నాడు). మొరంపల్లి బంజర వైపు నుండి కొత్తగూడెం వైపుకు తన మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా ఆపోజిట్ డైరెక్షన్‌లో డీసీఎం డ్రైవర్ గుద్దడం వలన కుడి కాలికి అతి బలమైన గాయాలు అయ్యి కొత్తగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన బట్టా విజయ్‌గాంధీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం భద్రాచలం పర్యటనకు వచ్చిన సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో బూర్గంపహాడ్ మాజీ జడ్పీటీసీ మరియు కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ నాయకుడు బట్టా విజయ్‌గాంధీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బట్టా విజయ్‌గాంధీ ముందుగా మంత్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంను అందజేశారు.

## పూసం రవికుమారికి సన్మానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

ఆదివారం స్థానిక అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు సమాజ సేవకురాలు, హ్యూమాన్ రైట్స్ జిల్లా సెక్రెటరీ పూసం రవికుమారికి ఏవీఎన్ 24 వేయి గొంతుకుల సంస్థ కాకతీయ నంది అవార్డు వచ్చిన సందర్భంగా గ్రీన్ భద్రాద్రి ప్రతినిధులు, హ్యూమాన్ రైట్స్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డాక్టర్ గోళ్ల భూపతిరావు అధ్యక్షత వహించారు. అతిధులుగా డాక్టర్ విజయారావు, శ్రీనివాసరావు హజరైనారు. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బి.రాంబాబు, కృష్ణార్జున రావు, లయన్ గాదె మాధవ రెడ్డి, తిరుమల రావు, పుల్లరావు, జింద, మురళి, వీధుల రాంబాబు, గాయకులు చలం, పెద్దిరాజు, అశోక్, ఏబీఎన్ శ్రీనివాస్‌లు పాటలు పాడారు. ఈ సందర్భంగా గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ.. ఇంకా మంచి సేవాకార్యక్రమాలు నిర్వహించలని నంది అవార్డు వచ్చినందుకు అభినందనలు తెలియజేశారు. సన్మాన గ్రహీత పుసం రవికుమారి మాట్లాడుతూ.. నన్ను సన్మానించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# భక్తులు పరవశించే "పర్ణశాల"

**-ఆకట్టుకునే చారిత్రాత్మక ఆనవాళ్ళు ఎన్నో...**

**-ఆహ్లాదకరవాతావరణంలో పర్ణశాల పుణ్యక్షేత్రం**

**-రామాయణ ఘట్టాలను జ్ఞాప్తిక తెచ్చేలా దృశ్యాలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





దక్షిణ అయోద్యగా పేరుగాంచిన భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయానికి అనుబంధంగా ఉన్న దుమ్ముగూడెం మండలం పర్ణశాల పుణ్యక్షేత్రం భక్తులను పరవశింపజేస్తుంది. భద్రాచలం పట్టణానికి 35 కిలోమీటర్ల దూరంలో దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రం ఉంది. పర్ణశాలలోని వెలసి ఉన్న సీతాలక్ష్మణ సమేతుడైన శ్రీరామచంద్రస్వామి వారి దేవాలయానికి అనేక ప్రాంతాల నుండి నిత్యం భక్తులు పర్ణశాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకుంటుంటారు. పవిత్ర గోదావరి నదీ తీరంలో సీతాలక్ష్మణ సమేతుడైన శ్రీరాముడు వెలసిన పుణ్యక్షేత్రం పర్ణశాల. ఎందరో ఋషులు, మునులు, యోగులకు నిలయమైన నిత్య స్వాద్యాయ జపతపో హోమాధి పుణ్యకర్మలచే పావనమగు నేల పర్ణశాల. తండ్రి దశరథ మహారాజు ఆజ్ఞను తలదాల్చి త్రేతాయుగమున శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణ సమేతుడై 14 సంవత్సరాల వనవాసం చేశాడు. ఆ వనవాస కాలంలో చివరి రెండున్నర సంవత్సరాలు పర్ణశాలలో గడిపినట్లు పురాణాలు చెపుతున్నాయి. ఆ కాలంలో ఈ పర్ణశాల ప్రాంతం దండకారణ్యంగా పిలువబడేది. శ్రీరామచంద్రుడు చివరి రెండున్నర సంవత్సరాల పాటు వనవాసం చేయుటకు సరైన స్థలాన్ని చూపించాల్సిందిగా ఆగశ్య మహర్షిని అర్థిస్తాడు. మహర్షి సూచన మేరకు దక్షిణాధిన గౌతమీ నదీ తీరాన పయన్ని నదీ తీరంలోని ఐదు మర్రిచెట్లు కలిగి ఉన్న ప్రాంతాన్ని గుర్తించి వనవాసం చేయుటకు అనువైన ప్రదేశంగా సూచించారు. దీంతో శ్రీరాముడు సీతాలక్ష్మణసమేతుడై గౌతమీ నదీ తారాన దక్షిణాధి వైపు పయనిస్తూ ఐదు మర్రి చెట్లు కలిగి ఉన్న ప్రాంతాన్ని గుర్తించి తమ్ముడు లక్ష్మణస్వామికి ఆదేశిస్తూ కుటీరాన్ని నిర్మించాలని ఆదేశిస్తాడు. దీంతో లక్ష్మణస్వామి దండకారణ్యంలోని వెదురు బొంగులను తీసుకువచ్చి కుటీరాన్ని నిర్మించి అందులో నివాసం ఉండుటకు ఏర్పాటు చేసుకుంటున్నారు. దాన్నే నేడు పంచవటి పర్ణశాలగా ప్రసిద్ధిగాంచింది. రావణాసురుడి సోదరి అయిన సూర్పణక్క కారణంగా కరదూషణ త్రిశిర సాధి 14వేల రాక్షసులతో విరోధం ఏర్పడి వారితో శ్రీరాముడు యుద్ధం చేసి వారిని సంహరిస్తాడు. యుద్ధం జరిగిన ప్రాంతానికి దుమ్మిగూడెంగా పేరుగాంచి నేడు దుమ్ముగూడెంగా పిలువబడుతుంది. రావణాసురుడి పేరుతో మాయ లేడిగా వచ్చిన మారీచుని సంహారం, రావుణాసుడి సీతపహరణం, సీతను విడిపించాలని రావణుడితో పోరాడిన జటాయువు మరణం తదితర పురాణ ఘట్టాలు ఈ భద్రాచలం, పర్ణశాల ప్రాంతాల్లోనే జరిగినట్లు పురాణాల్లో చెపుతుంటారు.

**-పురాణగాధలోని ఆనవాళ్ళు ఎన్నో పర్ణశాలలో దర్శనం**

పురాణగాధల్లో చెప్పిన విధంగా శ్రీసీతారామచంద్రస్వామి వారు పర్ణశాలలో కుటీరం ఏర్పరుచుకుని కుటీర సమీపంలో సీతవాగు వద్ద సీతమ్మవారి నారచీరల ప్రదేశం, శ్రీరాముని రాతి సింహాసనం, సీతవాగులోని పసుపు, కుంకుమ రాళ్ళు తదితర ఆనవాళ్ళు ఎన్నో నేటికి భక్తులకు దర్శనమిస్తుంటాయి. సీతమ్మవాగు ప్రత్యేక పరిస్థితుల్లో జ్నానం ఆచరించుటకు తగిన నీళ్ళ సదుపాయాన్ని ఏర్పాటు చేయుటకు తమ్ముడు లక్ష్మణుడిని ఆదేశించగా ఉత్తరం వైపు గుట్టకు లక్ష్మణుడు బాణం సందించగా ఆ గుట్టకు రంధ్రం ఏర్పడి గుట్టలో నుండి నీటి ప్రవాహం సంబవించి పర్ణశాల వైపు నీళ్ళు వెళ్తుంటాయి. దానినే సీత వాగు అనిపిలుస్తుంటారు. 365 రోజుల పాటు నిత్యం ఆ వాగులో నీళ్ళు ప్రవహిస్తుంటాయి. ఈ వాగు వద్ద సీతమ్మవారు స్నానం ఆచరించి నార చీరలను రాత్రిపై ఆరబెట్టుకునే నేటికి కనపడుతుంటాయి. సీతారామచంద్రస్వామి వారలు ఆడుకున్న వామన గుంటలు, రాముల వారు కూర్చున్న రాతి సింహాసనం, రాముని వారి పాదాలు, తదితర దృశ్యాలు సీతవాగు వద్ద భక్తులను పరవశింప జేస్తాయి.



**-ఆకర్షణీయంగా పంచవటి కుటీరం**

పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం పక్కనే పంచవటి కుటీరం ఉంది. ఈ పంచవటి కుటీరంలో సీతారామలక్ష్మణ స్వామి విగ్రహాలు, సీతమ్మవారి పాదాలు, రావణాసురుడు కుటీరం వద్దకు భిక్షాటన చేయుటకు వచ్చిన దృశ్యాలు, సీతమ్మవారు రావణాసురుడి నిజస్వరూపం చూసి మూర్చపోగా రావణాసురుడు భూమిని పికలించి సీతమ్మ వారిని ఎత్తుకెళ్ళే దృశ్యాలు విగ్రహా రూపంలో భక్తులను ఆకర్షిస్తున్నాయి. అలాగే పర్ణశాల దేవాలయం పక్కనే గౌతమీ నది (ప్రవాహం) సుందరమైన దృశ్యాలు ఆహ్లాదకర వాతావరణం భక్తులకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. ఈ పుణ్యక్షేత్రంలో సీతమ్మవారికి ప్రాధాన్యం ఉండడం వల్ల దీనికి శ్రీక్షేత్రం అని పేరు. ఇక్కడ ప్రవాహించు గోదావరి నదీ అత్యంత పావనమైనది.

**-భద్రాచలం దేవస్థానంలో మాదిరిగానే పర్ణశాలలో కూడా కైంకర్యాలు**



భద్రాచలం దేవాలయానికి అనుబంధంగా ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రంగా భద్రాచలం దేవాలయంలో నిర్వహించే కైంకర్యాలు ఈ క్షేత్రంలో కూడా నిర్వహిస్తుంటారు. ప్రతి ఏటా ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అధ్యయనోత్సవాలు గోదావరి నదీ తీరంలోని స్వామి వారి తెప్పోత్సవం, శ్రీస్వామి వారి ఉత్తరద్వార దర్శనంలతో పాటు శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీస్వామి వారి కళ్యాణం నిర్వహించే ముహూర్తానికే పర్ణశాలలో కూడా శ్రీస్వామి వారి కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహిస్తుంటారు. స్వామి వారి దర్శన సమయాలు కూడా భద్రాచలంలోని దేవాలయంలో భక్తులకు కల్పించే దర్శన సమయాలు పర్ణశాలలో కూడా అదే సమయంలో భక్తులకు దర్శనాలు కల్పిస్తుంటారు.

**-ముమ్మరంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు**

పర్ణశాలలోని ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లను ముమ్మర పరిచారు. ఈ నెల 22వ తేదీన గోదావరి నదిలో నిర్వహించే స్వామి వారి తెప్పోత్సవం, 23 ముక్కోటి పర్వదినం సందర్భంగా శ్రీస్వామి వారికి ఉత్తర ద్వార దర్శనానికి అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. భక్తులు పుణ్యస్నానం ఆచరించే విధంగా గోదావరి నదీ తీరం వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి గజ ఈతగాళ్ళను సిద్ధం చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక మరుగుదొడ్ల, తాత్కాలిక డ్రస్సింగ్ రూంలు, త్రాగునీరు, శానిటేషన్ పనులను ముమ్మర పరిచారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా స్వామి వారి దర్శనం త్వరిత గతిన జరిగేలా చర్యలు చేపట్టారు. వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలల్లో భాగంగా స్వామి వారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు.

## శనిగపురంలో సెమి క్రిస్మస్ వేడుకలు



**మహబూబాబాద్, డిసెంబర్17, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని శనిగపురంలో ఆదివారం బంజార సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం గురువులు డాక్టర్ ఉడుముల బాల మాట్లాడుతూ క్రీస్తు జననం సందర్భంగా చర్చిలో సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించామన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా విద్య, వైద్యంపై అనేక కార్యక్రమాలు చేశామన్నారు. వికలాంగులకు 50మందికి ట్రైసైకిల్స్ అందజేయడం జరిగిందన్నారు. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. అనంతరం పిల్లలతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ విచారణ చెందిన గురువులు ఫాదర్ పాల్‌రాజ్, ఫాదర్ పీటర్, ఫాదర్ సైమన్, ఫాదర్ జోసెఫ్, ఫాదర్ కిరణ్, ఫాదర్ ఉల్లు, ఫాదర్ కిషోర్, మానుకోట, ఈదులపూసపల్లి, నెల్లికుదురు, బలపాల, కేసముద్రం సంగతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ షర్మిల జయంతి వేడుకలు



**మహబూబాబాద్, డిసెంబర్17, ప్రభాతవార్త**

వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత షర్మిల జయంతి వేడుకలను ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు పార్టీ జిల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ గుగులోతు రాములునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని శనిగపురంలో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి మల్లయ్య, బోడ సురేష్, అనిల్, కంసలి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్

**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:**

ఇటీవల కాంగ్రేస్‌పార్టీ నాయకుల బిఆర్ఎస్‌పార్టీ మండల నాయకుడు మాళోత్ రమేష్‌పై దాడి చేయగా గాయపడిన విషయాన్ని తెలుసుకొని ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా కాంగ్రేస్ నాయకులు అకారణంగా దాడి చేయడానికి గల కారణాలు రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దని అందరికి ఎల్లప్పుడు అండగా నాతో పాటు పార్టీ నిలుస్తుందన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్‌శాఖను కోరినారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, బయ్యారం మండల అధ్యక్షులు తాత గణేష్, ఎంపిటిసి1 శీలంశెట్టి రమేష్, వేటవేంకటేశ్వర స్వామి ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, మండల నాయకులు గాజుల గణేష్, భూక్యవినోద్, శివాజీ, జాంబ,నాయక్, పడిత్య, లక్ష్మారెడ్డి, మీగడ శ్రీనివాస్, తాళ్ళూరి రవీందర్, చంటి, దేవేందర్, నాగేశ్వరావు, సోషల్‌మీడియా ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, మాళోత్ బన్సిలాల్, తదితరులున్నారు.



## జయ్యారానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



**మహబూబాబాద్/చిన్నగూడూరు, డిసెంబర్17, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన విద్యార్థులు, యువకులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక పాఠశాల ఏదురుగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ బస్సు జయ్యారం గ్రామానికి రోజుకు 6ట్రిప్పులు వచ్చేదని గత కొన్ని రోజుల నుండి బస్సు సర్వీస్‌ను నిలిపివేశారని దీంతో విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాలంటే సమీపంలోని కందికొండ ఎక్స్ రోడ్డు వరకు వెళ్లాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 5,6 కిలోమీటర్ల మేర నడువాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బస్సు సర్వీసును యదావిధిగా నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**మానుకోట డిపో మేనేజర్ వివరణ:**

కాగా గతంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి వయ్యా చిన్నగూడూరు మీదుగా జయ్యారం గ్రామానికి బస్సు సర్వీసు నడిచేదని అదేక్రమంలో రానురాను ప్రైవేట్ వాహనాలు అధికమైనందున ఈ రూట్‌లో నడిచే బస్సు సర్వీసులకు నష్టం వస్తున్నందున బస్సు సర్వీసును నిలిపివేశామన్నారు. డిపోలో సరిపడ బస్సులు లేవని ఒకవేళ కొత్తబస్సులు వస్తే పునరాలోచిస్తామన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎక్సిగ్రేషియా ప్రకటించాలి



**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:**

ఉన్నత చదువు చదివి ఉద్యోగం రావడంలేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న భూక్య వినయ్ కుటుంబానికి 50లక్షలు ఎక్సిగ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని బహుజన సమాజ్‌పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధి ఎర్రమట్టి తండాలోని మృతుడి కుటుంబాన్ని పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. నిరుపేద కుటుంబాలు తమపిల్లలు మంచి ఉద్యోగాలు పొందాలని భవిష్యత్‌ను ఆలోచించి కష్టపడి అప్పుసప్పో చేసి ఉన్నత చదువులు చదివించి, ఉద్యోగాల కోసం కోచింగ్‌ల కోసం వేలరూపాయలు ఖర్చుపెడతున్నారన్నారు. పరీక్షలు సరిగా నిర్వహించక, భర్తి చేయడంలో ప్రభుత్వం విఫలంచెందడం వలన నిరుద్యోగులు మానసిక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే ప్రకటించి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలే జీవితానికి పరిష్కారం కాదని యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాబోవు కాలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాన్ని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్మించనున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చదువుకున్న ప్రతిఒక్క నిరుద్యోగికి ఉద్యోగకల్పనకు ఆయన ఎంతో కృషిచేస్తారని నిరాశచెందవద్దని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా చిప్పలపల్లి శ్రీనివాస్, వినోద్, నరేష్, రమేష్, తదితరులు ఆయన వెంటున్నారు.




## ప్రజలు అధైర్యపడొద్దు

### ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా



**మరిపెడ, డిసెంబర్17, ప్రభాతవార్త**

శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలైనంత మాత్రాన ప్రజలు అధైర్యపడొద్దని ఎల్లవేళలా అండగా ఉంటానని డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని వీరారం శివారు జర్పులతండాకు చెందిన కేరళ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ జర్పుల కాలునాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే స్వగృహం అయిన చిన్నగూడూరు మండలం మంచతండలో రెడ్యానాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా రెడ్యా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎవరు అధైర్యపడొద్దన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు. ఓడిన వారు ప్రజల మన్ననలను పొంది గెలుపు కోసం కృషిచేయాలన్నారు. తాను ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో హరినాయక్, హరి, పాప, వీరన్న, హరిదాస్, హరిదాన్ సింగ్లాల్, రమేష్, బాలు, మాలు, బద్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పభక్తుల సౌకర్యాల ఏర్పాట్లలో కేరళ ప్రభుత్వం విఫలం



**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్, డిసెంబర్17, ప్రభాతవార్త**

అయ్యప్పస్వాములకు సౌకర్యాలు కల్పించడంలో కేరళప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు విమర్శించారు. ఆదివారం స్థానిక అయ్యప్ప ఆలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతియేటా కొన్ని లక్షల మంది అయ్యప్పస్వామి భక్తులు తెలంగాణ నుండి శబరిమలకు వెళ్తున్నారన్నారు. అయితే ప్రతియేటా పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అక్కడి కేరళ ప్రభుత్వం సదుపాయాలు కల్పించలేకపోయిందన్నారు. గతకొన్ని సంవత్సరాలుగా శబరిమలై ప్రాముఖ్యతను తుంగలో తొక్కి అసంబద్ధ నిర్ణయాలతో ప్రభుత్వం భక్తుల పట్ల నిర్లక్ష్య దోరణి అవలంభిస్తుందన్నారు. గత కొన్నిరోజులుగా భక్తుల రద్దీని నియంత్రించడంలో అక్కడి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వెంటనే కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకొని కేరళ సర్కార్‌కు సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. భవిష్యత్తులు ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత కేరళ ప్రభుత్వంపై ఉందన్నారు.

## యంఆర్‌పిఎస్ రాష్ట్ర అదికార ప్రతినిదిగా ఎల్లయ్య

**మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) డిసెంబరు 17ప్రభాతవార్త:**



యంఆర్‌పిఎస్ దండోరా రాష్ట్ర అదికార ప్రతినిదిగా మహబూబాబాద్ కు చెందిన కొండ్రు ఎల్లయ్యను రాష్ట్ర అధ్యక్షుడు నియమించాడు.ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పాపయ్యమాదిగ ప్రకటించారు. ఎల్లయ్యఇప్పటికే జిల్లాఅధ్యక్షుడుగా కొనసాగుతున్నాడు. తాను చేస్తున్న అనేక సామాజిక కార్యక్రమాలు అట్లనే యంఆర్‌పిఎస్ బలోపేతం కోసం తాను చేస్తున్న విధానాలను గుర్తింపుగా రాష్ట్ర అధ్యక్షుడు అదికార ప్రతినిదిగా నియమించినందుకు, నాకు ఈ పదవిరావడానికి సహకరించిన నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## మానవత్వం చాటుకున్న స్నేహితులు

**-1996 టెన్త్ బ్యాచ్‌కు చెందిన మృతుని కుటుంబానికి చేయూత**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన 1996 టెన్త్ బ్యాచ్ స్నేహితుడు గుగులోతు సక్రు అనారోగ్య కారణం చేత మరణించడంతో కుటుంబానికి స్నేహితులు చేయూతనందించారు. తన స్నేహితుని మరణ వార్త తెలుసుకుని స్నేహితులందరూ కలిసి మానవత్వం చాటుతూ రూ.15వేల నగదును మృతిని కుటుంబానికి ఆదివారం అందజేశారు. భవిష్యత్తుల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.రాములు, టీ.హరిలాల్, వెంకటేశ్వర్లు, వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

## శ్రీవిష్ణు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం

*చిల్పూర్, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో మూడవ వార్షికోత్సవంలో భాగంగా జరిగినకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈసందర్భంగా దుర్గాదేవి అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనం చేసుకున్నారు. బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, గ్రామసర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషా మనోజ్‌రెడ్డి, మండల ఎంపీపీ బొమ్మశెట్టి సరిత, మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్, గ్రామశాఖ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, ఏదునూరి రవీందర్, లోడం రవీందర్, బత్తుల రాజన్‌బాబు, పోలపెల్లి శ్రీనివాస్, నరేంద్రుల జగ్గయ్య, పొగాకుల విష్ణువర్ధన్, పిట్టల కిష్టయ్య, మాజీ మండల అధ్యక్షులు గుర్రపు వెంకటేశ్వర్లు, కొయ్యడ శ్రీనివాస్, సాంబరాజు, రంగు రమేష్, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## తండ్రిని కొట్టిచంపిన కొడుకు

*పాలకుర్తి, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

కన్న కొడుకో తండ్రిని కొట్టి చంపిన సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలం సిరిసన్న గూడెం గ్రామ ంలో ఆదివా రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూమి తగాదాలలో తండ్రి గాయాల వెంకటయ్య(70)ను కొడుకు గాయాల నరసింహ కర్రతో కొట్టి చంపినట్లు తెలిపారు. కాగా, ఈసంఘటనపై సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పాలకుర్తి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## వికసిత భారత్ సంకల్ప యాత్ర

*బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

మండలంలోని కొడ్వటూరు గ్రామపంచాయతీలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక సర్పంచ్ సతీష్‌రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ ఝాన్సీ, ఏఈవో అజయ్, ఎఎన్ఎం సునంద, పంచాయతీ కార్యదర్శి, వీఓఏ వాణి, శోభ, ఆశా , అనిత, అనూష, వార్డుసభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలుచేస్తుంది

*రఘునాథపల్లి, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేశారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లోన సోమాజి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి, టీపీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిరకు గతంలో కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి వారికి మంచి పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎంపీసీట్లు కూడా గెలిచినట్లయితే కాంగ్రెస్ పాఈర్ట చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు పేదలకు అందించే దిశగా మనం పయనించాల్సి ఉంటుంది కాబట్టి వారిని గెలిపించడం మనకు ఎంతో అవసరం అని తెలియచేశారు. అలాగే గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు దళితబంధు, బీసీబంధు డబుల్ బెడ్‌రూంల ఇండ్లపేరు చెప్పి డబ్బులు వసూలు చేసిన విషయం కమిషన్ 30శాతం తమ దగ్గర ఉన్నదని వారు తీసుకున్న డబ్బులు ఒక నెలలోపు వారికి ఎవరి దగనగర తీసుకు న్నారో చెల్లించాల్సిందిగా కోరడం జరుగుతుందని లేనియెడల ఆయా నాయకుల జాబితా మరీ పెట్టి వారి ఇంటిముందు బాదితుల తోటి దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, గాదె మహేంద ర్‌రెడ్డి, తోటకూరి రమేష్, కావటి భాస్కర్, పెర్నె రవి, నీలం యువరాజు, గొల్లూరి పృథ్వీరాజ్, జానీ, పురుషోత్తం, సిదేశ్, రవి, మహేష్, శ్రీను, రాజు, హరీష్,యేల గౌడ్, ఈశ్వరయ్య, ఎలియా, శ్రీను, కిషన్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో అయోధ్య అక్షింతల ఊరేగింపు

*బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

అయోధ్య రామమందిరం నుంచి గ్రామాలకు వచ్చిన పసుపు, కుంకుమ అక్షింతలను మండలంలోని బండనాగారంగ్రామంలో ఆదివారం రాత్రి భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేశారు. ఈసందర్భంగా ఆలయ పూజారి జంగిలి అంజనేయులు మాట్లాడుతూ అయోధ్యలో నిర్మిస్తున్న నూతన రామమందిరంనకు గ్రామాల నుంచి పలువురు దాతలు చందాలను పంపించారని తెలిపారు. ఈసందర్భంగా వారికోసం అయోధ్యనుంచి ఈ పసుపు, కుంకుమ అక్షింతలను జనగామ జిల్లాకు పంపించగా వాటిని అక్కడినుంచి అత్యంత భక్తిశ్రద్ధతో గ్రామానికి తీసుకవచ్చామన్నారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఉంచి త్ర్యేకపూజలను నిర్వహించి హరేరామ హరేక్రిష్ణ అనే నామ నగర సంకీర్తనతో గ్రామంలో వాడవాడలా తిప్పామని తెలిపారు. గ్రామ మహిళలు మంగళహారతులతో బిందెలలో నీళ్లు తెచ్చిపోసి కొబ్బరికాయలు కొట్టారని తెలిపారు. అక్షింతలను ఊరేగింపుగా తీసుకవెళ్లి శ్రీరామలింగేశ్వరాలయంలో భద్రపర్చామన్నారు. దాతలకు తరువాత పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు కొల్ల నర్సిరెడ్డి, ఇజ్జగిరి రాములు, కిష్టయ్య, నారాయణ, బాలమల్లు, సవాదు మల్లారెడ్డి, పల్లపు రామకృష్ణ, పెసరు ధర్మయ్య పలువురు పాల్గొన్నారు.



## ప్రభాస్ ఫ్యాన్స్ యువసేన కమిటీ ఎన్నిక

*తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త*



ప్రభాస్ ఫ్యాన్ ్స యువసేన యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రలో ఎన్నుకున్నారు.డివిజన్ అధ్యక్షులుగా పందుల యాకన్న,ఉపాధ్యక్షులుగా గద్దల సతీష్,మంగళపల్లి సదిన్,ప్రధాన కార్యదర్శిగా వల్లపు రవి,కోశాధికారిగా వేల్పుల క్రాంతి,సలహాదారులుగా శంకర బోయిన కార్తిక్,తొర్రూరు మండల అధ్యక్షులుగా గద్దల శివ,ఉపాధ్యక్షులుగా బొమ్మగాని మనోజ్,పొద్దిల మధు,కోశాధికారిగా ఈనెపల్లి సందీప్,ప్రధాన కార్యదర్శిగా మంగళపల్లి సాగర్,సలహాదారులుగా అల్లి సాగర్,దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ధర్మారపు మహేందర్,నెల్లికుదురు మండల అధ్యక్షులుగా ఇల్లందుల మధు,వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా ఇల్లందుల మధు,వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా ఇల్లందుల మధు,వెలికట్ట డ్రామ అధ్యక్షులుగా జాటోతు తరుణ్,సన్నూర్ అధ్యక్షులుగా ఎస్కె అజీమ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పందుల యాకన్న మాట్లాడుతూ ప్రభాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.సందేశాత్మక చిత్రాలు తీయడంలో ప్రభాస్‌కు సాటి ఎవరు లేరన్నారు.సమాజానికి వినోదాన్ని అందిస్తున్న సినిమా రంగాన్ని ఆదరించాలని కోరారు.

# బీజేపీ గెలుపునకు కృషిచేసిన కార్యకర్తలు, ప్రజలకు ధన్యవాదాలు

*బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రంలో ఆదివారం మండలశాఖ అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బేజాడి బీరప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ పార్టీ మీద నమ్మకంతో పదహారు శాతం ఓటుబ్యాంక్, ఎనిమిది సీట్లతో ఆదరించిన ప్రజలకు జనగామ నియోజకవర్గంలో బీజేపీ పట్ల విశ్వాసంతో ఓట్లువేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్‌పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీ హామీలతోపాటు 412హామీలను అమలు చేయాలని, వాటికి చట్టబద్ధత కల్పించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. స్థానికంగా శాసనసభ్యుడిగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని, గత వేసవికాలంలో పంటనష్టపోయిన రైతులందరికి పంటనష్టపరిహారం ఇప్పించాలని లేనియెడల బీజేపీ కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో కొట్లాడాల్సి ఉంటుందన్నారు. దేశంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ 400పైచిలుకు సీట్లతో మూడోసారి హ్యాట్రిక్ కొట్టబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గణనీయంగా ఎంపీ సీట్లను గెలువబోతుందని, భువనగిరి పార్లమెంట్‌పై కూడా కాషాయపు ఎండా ఎగురవేస్తాం అన్నారు. అయోధ్యలో భవ్యరామ మం దిర ప్రారంభోత్సవానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని, రామమందిర ట్రస్టు ఇచ్చినటువంటి నియమాల ప్రకారం దీపారాధన నిత్యారాధన చేయాల్సినటువంటి బాధ్యత ప్రతీ హిందూ పై ఉందన్నారు. కార్యక్రమంలో దొంతుల చంద్రమౌళి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

## పూజలో పాలన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త

తొర్రూరు డివిజన్ కేంద్రంలో సోమ రాజశేఖర్ 18వ నారీకేల శబరి యాత్ర సందర్భంగా ఆదివారం గురు స్మామి మాజేటి నరసింహ రావు, రేణిగుంట్ల శివశర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ మహోత్స వం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి గణపతి హోమం, కలశ పూజలు నిర్వహించారు. ఉదయం నుండి గణపతి హోమం, కలశ పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా 18 పడిమెట్లతో ఏర్పాటు చేసిన పడిపైన అయ్యప్ప పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పకు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికిపాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓమ రాజశేఖర్ రజిని దంపతులచే అయ్యప్ప వ్రత విధానం, పూజ విధానం పుస్తకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప కృపతో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని ఆ హరిహర పుత్రుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పూజలో ఇనుగుర్తి మధు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమం భక్తులను అయ్యప్పలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూజ అనంతరం అయ్యప్పలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 26న మండల పూజోత్సవం



తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త

డివిజన్ కేంద్రంలోని కేవీబీ నగర్‌లో ఉన్న హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయంలో ఈ నెల 26న మండల పూజోత్సవం సందర్భంగా నిర్వహించనున్న పంబ ఆరట్టు కార్యక్రమానికి ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిలను పాల్గొనాలని ఆహ్వానించారు. ఆదివారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిని ఆలయ కమిటీ శాలువా బొకెలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారం ప్రసాద్ మాట్లాడుతూ పదునేట్టాంబాడి కూడిన హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆలయం కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద చెరువు వద్ద పంబ ఆరాట్టు నిర్వహిస్తున్నామని, మండల పూజోత్స వం సందర్భంగా నిర్వహించే శోభాయాత్ర పంబా ఆరట్టు స్వామివారికి అభిషేకములు అనంతరం దేవాలయం వద్ద స్వాములకు భక్తులకు మహా అన్నదానం, రాత్రి పడిపూజ కార్యక్రమం అల్పాహారం ఉంటుందని, నూతనంగా ఎన్నికైన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీలను కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంతాల సోమిరెడ్డి, వల్లపు మధు, ఇమ్మడి రాంబాబు, బిజ్జాల సంపత్, వనమాల సురేష్, బిజ్జాల శ్రీనివాస్, కొనతం పరమేష్, నూనె మోహన్ రావు, గుండు సతీష్, బట్టి కమల్, రేగురి వెంకన్న, పాండవుల ఏకాంబరం, ఆలయ పూజారి మధు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి : ఎమ్మెల్యే

తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణంలోని యతి రాజారావు పార్కులో బేస్బాల్ క్రీడలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. క్రీడా పోటీల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రభుత్వం తరపున కూడా క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. నేను కూడా స్కూల్‌లో ఉన్నప్పుడు రన్నింగ్ లో ఫస్ట్ ఉండేదాన్ని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ చదువులో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ జ్యోతి రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, క్రీడా కన్వీనర్ చెడుపల్లి లింగయ్య, కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు గజానంద్, భూసాని రాము, సోమేశ్వరరావు, పెద్దగాని సోమయ్య ,సోమన్న, మోహన్, కిషన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించాలి

పెద్దవంగర,డిసెంబర్17,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని సాయిగార్డెన్స్ లో ఆదివారం స్థానిక గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి కూతురు వివాహానికి పెద్దవంగర మండల విలేఖరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుల్లపల్లి సదానందం, పానుగోతు బాలాజీ, కుమ్మరి రామ్మూర్తి, రాయారపు రాజు, సుదగాని యాకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాస్ ఫ్యాన్స్ యువసేన కమిటీ ఎన్నిక

తొర్రూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త

ప్రభాస్ ఫ్యాన్ స యువసేన యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రలో ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా పందుల యాకన్న, ఉపాధ్యక్షులుగా గద్దల సతీష్, మంగళపల్లి సదిన్, ప్రధాన కార్యదర్శిగా వల్లపు రవి, కోశాధికారిగా వేల్పుల క్రాంతి, సలహాదారులుగా శంకర బోయిన కార్తిక్, తొర్రూరు మండల అధ్యక్షులుగా గద్దల శివ, ఉపాధ్యక్షులుగా బొమ్మగాని మనోజ్, పొద్దిల మధు, కోశాధికారిగా ఈనెపల్లి సందీప్, ప్రధాన కార్యదర్శిగా మంగళపల్లి సాగర్, సలహాదారులుగా అల్లి సాగర్, దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ధర్మారపు మహేందర్, నెల్లికుదురు మండల అధ్యక్షులుగా ఇల్లందుల మధు, వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా ఇల్లందుల మధు, వెలికట్ట గ్రామ అధ్యక్షులుగా ఇల్లందుల మధు, వెలికట్ట డ్రామ అధ్యక్షులుగా జాటోతు తరుణ్, సన్నూర్ అధ్యక్షులుగా ఎస్కే అజీమ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పందుల యాకన్న మాట్లాడుతూ ప్రభాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సందేశాత్మక చిత్రాలు తీయడంలో ప్రభాస్‌కు సాటి ఎవరు లేరన్నారు. సమాజానికి వినోదాన్ని అందిస్తున్న సినిమా రంగాన్ని ఆదరించాలని కోరారు.




## విజయ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ములకలపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



పాల్వంచకు చెందిన విజయ కేర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ములకలపల్లిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు పుల్లూరు ప్రణయ్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 150 మంది రోగులు హాజరై వివిధ వ్యాధులకు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో సర్పంచ్ బీబినేని భద్రం, ఉపసర్పంచ్ శెనగపాటి అంజి, టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, వాసవీక్లబ్ అధ్యక్షులు బిక్కుమళ్ల సుధాకర్, ప్రముఖులు బండారి పోశం, పుల్లూరు వేణుగోపాల్, పుష్పాల చందర్‌రావు, పద్దం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన విద్యార్థులు

ములకలపల్లి, డిఎంబర్ 17 ప్రభాతవార్త :



మండల పరిధిలోని కమలాపురం పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పాఠశాలలో ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించి వారికి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. జనవరి 4,5,6 తేదీల్లో భద్రాచలంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో వారు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీ ఎస్.వీరభద్రం, టీపీ-2ఏ నర్సింహులు అభినందించారు.

## ఎమ్మెల్యే జారెను సత్కరించిన పంచాయతీ కార్మికులు

ములకలపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణను ములకలపల్లి మండల పంచాయతీ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనేక సంవత్సరాలుగా వెట్టిచాకిరీ చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దుచేయాలని, కనీస వేతనం రూ.19,500 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ రూ.10లక్షలు ఇవ్వాలని పలు సమస్యలతో కూడిన వినతిపత్రం జారెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, చిటికె రామకృష్ణ, అవులూరి రాంబాబు, గద్దల మహేష్, బానోత్ శంకర్, సాయిరత్న, సెనగాని శంకర్, ఉగ్గల దారయ్య, బైటి అశోక్‌నారాయణ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# చెట్లను నరికి బొగ్గులు తయారీ

**- లారీల ద్వారా ఇతర రాష్ట్రాలకు రవాణా**

**- ఏడాదిగా కొనసాగుతున్న దందా**

**- మామూళ్ల మత్తులో అటవీ అధికారులు**







**చంద్రుగొండ, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:**

"వృక్షో రక్షతి.. రక్షితః... అంటే మనం చెట్లను కాపాడితే.. అవిమనల్ని కాపాడుతాయి..." అని దాని అర్థం... ఏంటి మనం చెట్టును కాపాడితే అవి మనల్ని ఎలా కాపాడతాయని అనుకుంటున్నారా... అదేనండి మనం చెట్లను మంచిగా పెంచితే సకాలంలో వర్షాలు కురుస్తాయని, వేసవిలో మనకు సేదతీరడానికి మంచిగా నీడనిస్తాయి... అతి ముఖ్యమైంది... మనకు ప్రాణవాయువును, స్వచ్ఛమైన గాలిని ఈ చెట్లే అందిస్తాయి... అయితే ఇప్పుడు ఆ చెట్లకు పెద్ద సమస్యే వచ్చి పడింది... ఎన్నో ఏళ్లనాటి వయస్సు ఉన్న చెట్లు ఇప్పుడు కనుమరుగైపోతున్నాయి... పెద్దపెద్ద భారీ వృక్షాలు కానరావడం లేదు... గత ప్రభుత్వం ఏంటో చెట్లను పెంచండి... అంటూ నినదించడంతో అటవీ అధికారులు అడవుల్లో ఖాళీగా ఉండే ప్రదేశాలను గుర్తించి మొక్కలను చాటి వాటిని పెంచుతూ చిట్టడవుల్లా తయారు చేస్తున్నారు... కానీ కొంత మంది అధికారులు మాత్రం మామూళ్లకు అలవాటు పడి... ఎలాగూ మొక్కలను నాటి పెంచుతున్నాం కదా... ఒకటో రెండో చెట్లు లేకపోతే ఎవరొచ్చి చూస్తారులే అనుకున్నారో ఏమో కానీ ఎన్నో ఏళ్ల వయస్సు ఉన్న చెట్లను దగ్గరుండి మరి నరికిస్తున్నారు... అని చెప్పడంలో సందేహం లేదంటూ చంద్రుగొండ మండల ప్రజలు చెప్పకనే చెప్తున్నారు... మేం వంట చెరుకు కోసం అడవుల్లోకి వెళ్తే... ఫారెస్టు నుంచి చిన్న పుల్ల కూడా బయటికి పోవద్దని చెప్పి తరిమేసే అటవీ అధికారులకు ఇలాంటి పెద్ద పెద్ద వృక్షాలు గొడ్డలి వేటుకు నేలకొరుగుతున్నా ఎందుకు కానరావడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు...

చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం కేంద్రంగా చేసుకొని కొందరు స్మగ్లర్లు గ్రామాలతో పాటు అడవుల్లో నుంచి మారుజాతి చెట్లను నరికి వాహనాల ద్వారా దుంగలు తరలిస్తూ వాటిని కాల్చి బొగ్గులు తయారు చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. ఇదొక మారుమూల గ్రామంలో జరుగుతుందంటే పొరపాటే మరీ... ఎందుకంటే మండల కేంద్రం... అది ఫారెస్టు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న అయ్యన్నపాలెం గ్రామ శివారు ఓ మామిడి తోటలో గత ఏడాది కాలం నుంచి జరుగుతున్న తంతు ఇది. ఏకంగా ట్రాక్టర్లు, లారీల ద్వారా దుంగలను రాత్రి రాత్రులకు తరలించి రాత్రి వేళలో బట్టీలు ఏర్పాటు చేసి బొగ్గులను కాల్చి ఆ బొగ్గులను కొత్తగూడెంతో పాటు పక్కనే ఉన్న ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌కు బస్తాలలో నింపి టాటా ఏసీలు, మినీ వాహనాల్లో లోడ్ చేసి గత ఏడాది నుంచి వ్యాపారం చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా లాభాలు పొందుతున్నారు.

**- ఏడాదిగా కొనసాగుతున్న దందా**

మండలంలో ఫారెస్టు రేంజర్‌గా విధులు నిర్వహించి విధి నిర్వహణలో కొందరి వేట కొడవలికి రేంజర్ చలమల శ్రీనివాసరావు బలై సరిగ్గా నవంబర్ 22వ తేదీకి ఏడాది కాలం పూర్తి అయింది. తను డ్యూటీలో ఉన్న కాలంలో అడవులను, వ్యవసాయ భూముల్లో ఉన్న చెట్లను కాదు కదా ఇంట్లోని చెట్లను సైతం నరకనిచ్చేవారు కాదు. ఒకవేళ నరకాల్సి వచ్చినా ఆ చెట్టు స్థానంలో మరికొన్ని చెట్లు నాటిన తర్వాతనే పర్మిషన్ ఇచ్చేవారు. అలా చెట్ల కోసమే ఈన ప్రాణాల్ని సైతం త్యాగం చేసిన చలమల శ్రీనివాసరావు చెట్లను, అడవులను కాపాడారు. ప్రస్తుతం ఉన్న అధికారులలో కొందరు మామూలు మత్తులో స్మగ్లర్లతో చేతులు కలిపి మృతుడు శ్రీనివాసరావు ఆశయాలను నీరుగారుస్తున్నారంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- మామూళ్ల మత్తులో అటవీ అధికారులు**

ఈ తతంగం అంతా అటవీ అధికారులకు తెలియకుండా జరుగుతుందంటే మనం పప్పులో కాలేసినట్టే... అది అంతావారికి తెలిసే జరుగుతున్నట్లు సమాచారం. కాకపోతే పై స్థాయి అధికారులకు తెలియకుండా కిందిస్థాయి సిబ్బంది కొందరు స్మగ్లర్లకు సహకరిస్తున్నట్లు బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి. నెలకు వేల రూపాయలు ముడుపులు వారికి ఇస్తున్నట్లు స్మగ్లర్లు చెప్పున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ దందా అంతా ఆ నోటాఈనోటా పడి ప్రభాతవార్తకు తెలియడంతో కిందిస్థాయి సిబ్బందిని కొందరిని అడుగగా జరుగుతున్న మాట వాస్తవమేనని, కానీ అది నా పరిధి కాదు అంటూ దాటేస్తున్నారు. అంటే దీన్నిబట్టి చూస్తుంటే ఇదంతా కొందరు అటవీ అధికారులకు తెలిసే జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిన్నమొన్నటి వరకు స్థానికంగా ఉన్న ఇటుక బట్టీలకు మాత్రమే చెట్లను నరికి వాడుతున్నారు. ఇప్పుడు ఏకంగా చెట్లను నరికి ఆ దుంగలను బట్టీలు ఏర్పాటు చేసి కాల్చి బొగ్గులు తయారు చేస్తున్నారు. అంటే ఏడాది కాలంలో ఎన్ని చెట్లను నరికి ఉండొచ్చో అని తెలుస్తుంది. అడవులను, మొక్కలను పెంచేందుకు గత ప్రభుత్వం వేల కోట్లను ఖర్చు చేసి అడవులను, గ్రామాల్లో పార్కులు, రోడ్ల వెంట మొక్కలను పెంచేందుకు పెద్ద పీఠ వేస్తే ఈ క్రమంలో అడవులను చెట్లను రక్షించే అటవీ అధికారులు విధి నిర్వహణలో ప్రాణాలు సైతం వదిలిన దాఖలాలు కూడా లేకపోలేదు. అలాంటి ధైర్యసాహసాలు, నిజాయితీ, నీతిగా విధులు నిర్వహించిన చంద్రుగొండ మండలంలో ఇలాంటి సంఘటనలు జరగడం, అందుకు అటవీ సిబ్బంది, అధికారులు సహకరించడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ దందాను అరికట్టాలని, గ్రామాలు, అడవుల్లో ఉన్న చెట్లను కాపాడాలని, స్మగ్లర్లకు సహకరిస్తున్న అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వామనవతారంలో పర్ణశాల రామయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు ఆదివారం వామనవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా శ్రీస్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు వామనవతారం విశిష్టతను వివరించారు. దేవతల సర్వ సంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామన రూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని, మూడువ అడుగుతో త్రివిక్రముడై బలి తలపై మోపాడు.



ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని భక్తులకు వివరించారు.

అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మంకు చెందిన శ్రీవాణి భాగవతారిణి ఆధ్వర్యంలో సీతాకళ్యాణం - హరికథ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్,ఇంచార్జ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీస్వామి వారు పరుశురామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# మంత్రి తుమ్మలను కలిసిన కమ్మ మహాజన సంఘం నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 17 ః**

రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావును భద్రాచలంలో ఆదివారం మణుగూరు మండల కమ్మ మహాజన సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 24న మణుగూరు మండల కేంద్రంలో నిర్వహించే కమ్మ వనభోజన మహోత్సవ కార్యక్రమానికి మంత్రి తుమ్మలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరపనేని చెన్నకేశవరావు, దొడ్డ తిరుపతిరావు, దొబ్బల వెంకటప్పయ్య, దండా రాధాకృష్ణ, నామా వెంకటేశ్వరరావు, గుడిపూడి కోటేశ్వరరావు, ఎలమాటి పూర్ణచందర్‌రావు, పోశం భాస్కర్‌రావు, మేదరమెట్ల యాదగిరి, దారపునేని హరి తదితరులు పాల్గొన్నారు.




# వామనవతారంలో భక్తులను దీవించిన భద్రాద్రి రామయ్య





-అబ్బురపరిచిన సాంస్కృతిక కార్యక్రమాలు

-నేడు పరుశురామవతారంలో దర్శనమివ్వనున్న రాముడు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి ఆదివారం దశవతారాలలోని ఐదవ అవతారమైన నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చి దీవించారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు వామనవతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారి పల్లకీ ముందు దేవస్థాన అధికారులు కొబ్బరికాయపై హారతి కర్పూరం పెట్టి హారతి ఇచ్చి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. అదేవిధంగా భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి వామనవతారం విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా రామభద్రాచార్యులు ప్రసంగిస్తూ .. దేవతల సర్వ సంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామన రూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని, మూడువ అడుగుతో త్రివిక్రముడై బలి తలపై మోపాడు. ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని భక్తులకు వివరించారు. వామనవతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీస్వామి వారు సోమవారం పరుశురామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

-పరవశింపజేసిన చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను తన్మయత్వంతో పరవశింపజేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం మిథిలా స్టేడియంలో 2 గంటల నుండి 4 గంటల వరకు చేర్యాలకు చెందిన టి.కొమురయ్య భాగవతార్ అనే వ్యక్తి శ్రీ వేంకటేశ్వర కళ్యాణం - హరికథను వినిపించారు. అనంతరం సాయంత్రం 4 గంటల నుండి 5.30 గంటల వరకు తాడేపల్లిగూడెంకు చెందిన ఎం.బాలసుందరం శ్రీకృష్ణలీలలు -హరికథను వినిపించారు. 5.30 గంటల నుండి 6 గంటల వరకు రాగారవళి సంగీత నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఎన్.రాధిక ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం మంత్రముగ్ధులను చేసింది.

అనంతరం 6 గంటల నుండి 6.30 గంటల వరకు న్యూ పాల్వంచకు చెందిన శ్రీ సంతోషిణినాట్య కళా నిలయం వారి ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. 6.30 గంటల నుండి 7 గంటల వరకు పూజ,స్వర్ణలతో సంగీత కచేరి, 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఎం దత్తాత్రేయ శర్మ బృందం ఆధ్వర్యంలో సాహిత్య సభా కార్యక్రమం - ప్రతావ రుద్రియం, రాత్రి 8 గంటల నుండి 8.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన శాంఖరి నాట్యస్థల్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 8.30 నుండి 9 గంటల వరకు వినయకృష్ణ ఆధ్వర్యంలో వయోలిన్ సోలో, 9 గంటల నుండి 11 గంటల వరకు ఖమ్మం జిల్లా మధిరకు చెందిన సుమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్య హరిశ్చంద్ర - నాటకప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను తన్మయత్వంతో పరవశింపజేశాయి.

-పరుశురామవతార విశిష్టత

శ్రీ మహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరుశురాముడు (భార్గవరాముడు) అని పిలువబడుతూ దుష్టుడైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను 21 మారు దండెత్తి సంహరించాడు. ధర్మాన్ని స్థాపించాడు. శుక్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలు పొందుతారని వేదపండితుల ఉవాచ.

## భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ముక్కోటి ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల



భద్రాచలం ప్రభాతవార్త: ముక్కోటి మహోత్స వాలకు భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఆదివారం దేవాయలం వద్ద ముక్కోటి మహోత్స వ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భద్రాచలం విచ్చేయు భక్తుల సౌకర్యార్థం టికెట్లు ఆన్లైన్ ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. భక్తులు వచ్చినట్లు ఆన్లైన్ ద్వారా టికెట్‌లు బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. 22న గోదావరిలో జరిగే స్వామివారి తెప్పోత్సవం, 23న జరుగు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్టార్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి సెక్టారులో ఏర్పాటు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీ దృష్ట్యా రోడ్లపైకి వచ్చిన దుకాణాలను తొలగించాలని ఆమె సూచించారు. అనంతరం సెక్టారులను పరిశీలించి దేవస్థానం అధికారులకు తగు సూచనలు చేశారు. ఎస్పీ డాక్టర్ వినత్ మాట్లాడుతూ.. టికెట్లు కొనుగోలు చేసిన భక్తులు ఒక గంట ముందుగానే వారికి కేటాయించిన సెక్టారులకు చేరుకోవాలని సూచించారు. ఆ రెండు రోజులు పాటు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని భక్తులు గమనించి అధికారి యాత్రంగానికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఆలయ ప్రధాన అర్చకులు సీతారామనుజాచార్యులు, ఆర్డీఓ మంగీలాల్, మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఫుడ్‌జోన్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ మధు



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలో ఐటీడీఏ రోడ్‌లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన ఫుడ్ జోన్ రెస్టారెంట్‌ని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, అరికెల తిరుపతిరావు, ఆకోజు సునీల్, నర్రా రాము తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్య సంస్కరణల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి: పీడీఎస్‌యు



ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ ఆరోపించారు. స్థానిక ఖమ్మం నగరంలోని పీడీఎస్‌యు జిల్లా కార్యాలయంలో ఖమ్మం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసి, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం కేసీఆర్ ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని వారు దుయ్యబట్టారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు విడుదల చేయకుండా శ్రీ చైతన్య, నారాయణ, ఎస్ఆర్, భాష్యం, శ్రీ మేధా లాంటి అనేక కార్పొరేట్ విద్యాసంస్థలు పెంచి పోషించి మంత్రులకు, తమ ఆత్మీయులకు ప్రైవేటు యూనివర్సిటీలను ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి విశ్వవిద్యాలయాల ప్రమాణాలు దిగదార్చడం కోసం కృషి చేస్తున్నరని వారు విమర్శించారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సంస్కరణలు చేయడం కోసం అందరికీ నాణ్యమైన సమానమైన విద్య అందించడం కోసం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కమిషన్ తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి విద్యార్థులు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజలను కలిసి అభిప్రాయాలు స్వీకరించి తెలంగాణలో విద్య రంగం అభివృద్ధి కోసం సంస్కరణలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వి.వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు జి.దీపిక, డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్, డివిజన్ ఉపాధ్యక్షులు వినయ్, కోశాధికారి ఉష, నాయకులు శ్రీకాంత్, లాల్ పాషా, శ్రీను, సాజిద్, చందు తదితరులు పాల్గొన్నారు.




## ఎంఎస్‌పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇసంపల్లి

*అశ్వాపురం,డిసెంబర్17,ప్రభాతవార్త.*



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘం మహాజన సోషలిస్టు పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలకేంద్రానికి చెందిన ఇసంపల్లి కృష్ణను నియమించారు. రెండురోజుల క్రితం పాల్వంచలో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక ఉద్యమాలు చేపట్టి రాష్ట్ర జిల్లా కమిటి పిలుపులను కార్యక్రమాలను విజయవంతం చేసిన కృష్ణను నియమించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వర్లు వంగూరి ఆనందరావు కొలికపోగు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలుపుతూ బాధ్యతలను సమర్ధవంతగా నిర్వహిస్తానని తెలిపారు.

## వాలీబాల్ పోటీల్లో సత్తాచాటిన అనగాశ్రీకి అభినందనల వెల్లువ

*అశ్వాపురం,డిసెంబర్17,ప్రభాతవార్త.*



రాష్ట్ర స్థాయి అండర్ 14విభాగం బాలికల వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు తరపున సత్తాచాటిన మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదుతున్న బచ్చలకూర వెంకన్న లావణ్య దంపతుల కూతురు అనగాశ్రీకి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 13నుండి 15వరకు మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో జరిగిన పోటీల్లో ఖమ్మం జట్టు రన్నర్‌గా నిలిచింది. పాఠశాల పేరు నిలబెట్టిన అనగాశ్రీకి మల్లెలమడుగు సర్పంచ్ కోడి కృష్ణవేణి ఉపసర్పంచ్ చావా వీరరాఘవులు ఎంపీటీసీ బేతం రామకృష్ణ పాఠశాల ఎస్ఎంసీ కమిటి చైర్మన్ పెనుబల్లి రమాదేవి వైస్‌చైర్మన్ వేల్పుల వెంకన్న కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న సింగం శ్రీధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీ వరప్రసాద్ పిఇటి వేదకుమారి అభినందనలు తెలిపి చదువులోనూ రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## డిప్యూటి సీఎం భట్టికి అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 17 :*

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుతో పాటు పలు సమస్యల పరిష్కారానికి డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క చర్యలు చేపట్టడం పట్ల ఆదివారం మణుగూరు ఏరియా(ఐఎఫ్‌టీయూ) కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షులు ఎ.మంగీలాల్ అభినందనలు తెలిపారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సముచిత న్యాయం జరగాలని ఆలోచన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామ్‌అవతార్, సుధాకర్, ప్రభాకర్, రమేష్, వినోద్‌కుమార్, రవి, రాజశేఖర్, భరత్, రవికుమార్, పటేల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం

### -వనభోజన మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 17 :*

మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామంలో శ్రీసమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద విశ్వబ్రాహ్మణ కుటుం ఆత్మీయ సమ్మేళనం వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బొల్లోజు అయోధ్య చారి మాట్లాడుతూ ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఎందరికో మేలు చేశామని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో కులస్తుల సమస్యలను పరిష్కరించే విషయంలో ముందుంటానని అన్నారు. అన్ని రంగాల్లో విశ్వబ్రాహ్మణులు ముందుండాలన్నారు. ఐక్యతతో అన్ని హక్కులు



సాధించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు అందరూ కలిసి తోగ్గూడెం వద్ద సందడి చేసి వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యనరకమంలో బొల్లోజు అయోధ్యచారి, పీవీ చారి, దనుంజయ్, ఏఎం చారి, శంకరాచారి, వీరభద్రం, వెంకటాచారి, గంగాచారి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 17 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి దినోత్సవ వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 23న జరిగే సింగరేణీ డే వేడుకలకు సింగరేణీయులు, వారి కుటుం సభ్యులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ఏరియా అధికారులు చేస్తున్నారు. విద్యుత్ దీపాలతోపాటు ప్రధాన వేదికను కళాత్మకంగా తయ్యారు చేస్తున్నారు. భద్రాద్రి స్టేడియం ముస్తాబు చేస్తున్నారు. ఇటీవల ఏరియా జీఎం దుర్గం రామచందర్ భద్రాద్రి స్టేడయంను సందర్శించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

## దానధర్మ ట్రస్టు భోజనాలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 17 :*



మణుగూరు మండలంలో దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు ఛైర్మన్ గంటా రాధ ఆదివారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిరుపేదలకు ఉచితంగా భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేములు వీరేశంను కలిసిన నాయకులు

*చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*



చిట్యాట మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హైద్రాబాద్‌లో నకి రేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరశంను కలిశారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మొదటిసారి కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి, మారగోని ఆంజనేయులు, బోడ శ్రీనివాస్, మేడి నరేష్, కుక్కల మోహన్, దాసరి వెంకన్న, గంగారపు గణేష్, కొసనం అశోక్ తదితరులు ఉన్నారు.

## బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

*డిండి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

వెనకబడ్డ గిరిజన ప్రాంతం అయినా దేవరకొండలో లంబాడీ తల్లులు పుట్టిన పిల్లలకు సాధలేక ఆడ పిల్లలను అమ్ముకున్న ఘటనలు ఎన్నో జరిగాయని, అలాంటి ప్రాంతం నుంచి ఎంపికైన గిరిజన బిడ్డ నేనావత్ బాలు నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని లంబాడీల ఐక్య వేదిక దేవరకొండ నియోజకవర్గం కో ఆర్డినేటర్ బాలకృష్ణ నాయక్, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మితిరుపతినాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం వారు డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలో యువతీ యువకులు దాదాపుగా లక్ష పదివేల మంది నిరుద్యోగులు వున్నారని, వారు హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లి ఆటోలు నడుపుతూ డ్రైవర్లుగా, సెక్యూరిటీ గార్డులుగా బతుకు జీవనాన్ని గడుపుతూ కాలం వెళ్ళదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ప్రాంతం నుంచి ఎంపికైన నేనావత్ బాలునాయక్ రాష్ట్రమంత్రి వర్గంలో చోటు కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జిల్లా ఇన్‌చార్జి కొర్ర నాగరాజునాయక్, చందంపేట మండల కోఆర్డినేటర్ శుభాష్‌నాయక్, కేతావత్ శేఖర్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో విద్యార్థులకు బెల్టుల ప్రధానం

*చండూరు,17డిసెంబర్,ప్రభాతవార్త:*

స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం తైక్వాండో బెల్టు టెస్టుల ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేశారు. చీఫ్ ఎగ్జామినర్‌గా జిల్లా తైక్వాండో అధ్యక్షులు నాగిళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి చింత అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ కోడి వెంకన్న, ఆర్ఎంపిల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు , చండూరు మున్సిపాలిటీ వాకర్స్ కమిటి అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహ, మండల కాంగ్రెస్ నాయకులు ఐతరాజు మల్లేష్ విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలలో గెలిచి తల్లిదండ్రులకు ,సొంత ఊరుకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఎల్లో బెల్టు పొందిన విద్యార్థులు గౌతమ్‌తేజ్, పద్మభూషణ్, సాత్విక్, రెడ్‌బెల్ట్ సీజన్ వెంకటసాయి, గౌతమ్, రేయాన్, రెడ్‌వన్ అన్వి, సహస్ర, వర్తిక్‌రెడ్డిలు పొందగా, బ్లూబెల్ట్ మణికంఠ, అభినవ్, వర్షిని, మేఘన, రోహిత్‌రెడ్డిలు పొందారు.

## వివాహమహోత్సవంలో పాల్గొన్న జెడ్పీటిసి

*నాంపల్లి,17డిసెంబర్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బిరుదోజు యాదమ్మ-రవీంద్రచారి కూతురు పూజ వివాహ మహోత్సవం కార్యక్రమంలో నాంపల్లి జెడ్పీటిసి ఏవి రెడ్డి, వైస్ ఎంపిపి పానగంటి రజిత వెంకన్న గౌడ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట త్రివేణి సంగమం చైర్మన్ వివిద శేఖర్, కస్తూరి గోవర్ధన్, యాదయ్య, చత్రపతి, కామిశెట్టి శివ, శంకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ బిఎంఎస్‌తోనే సాధ్యం : లక్ష్మణ్‌రెడ్డి



**ఇల్లందు, అర్బన్, డిసెంబర్17, ప్రభాతవార్త:** సింగరేణిలో జరిగే గుర్తింపు సంఘానికి సంబంధించిన వాల్‌పోస్టర్స్‌ను ఆదివారం జేకే కాలనీలోని వారి యూనియన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అ సంఘం జాతీయ నాయకుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ బిఎంఎస్‌తోనే సాధ్యమని అన్నారు. ఆదివారం లాభాల బాటలో ఉన్న సింగరేణి సంస్థను గత పాలకులు నిర్వీర్యం చేసారన్నారు. గతంలో అదికారంలో ఉన్న పార్టీకి అనుబంధంగా ఉన్న టీబీజీకేఎస్ యూనియన్ యాజమాన్యనికి తొత్తుగా మారి సంస్థకు సంబందించిన ఆస్తులను సర్వనాశనం చేసారన్నారు. ఈ సంస్థక సంబందించిన సీఆండ్ ఎండీ సంస్థ ప్రయోజనాలాలను బిఆర్ఎస్ పార్టీకి తాకట్టుపెట్టారన్నారు. సంస్థలో ప్రయివేటీకరణ పెంచి శ్రమదోపిడికి గురిచేస్తున్నరన్నారు. సంస్థ పరిరక్షణ బిఎంఎస్‌తోనే సాధ్యమని త్వరంలో సింగరేణిలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఎంఎస్ సంఘన్ని కార్మికులు గెలిపించాలని కోరారు. బిఎంఎస్ గుర్తి ఖాగడ గుర్తు అని కార్మికులు వారి హక్కుల రక్షణ కోసం గెలిపించుకోవాల్సి అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మాధవ్‌నాయక్, నాయని సైదులు, లీల కృష్ణ, మాధవ్‌రెడ్డి, రాజశేఖర్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో అయ్యప్ప మహాపడిపూజ

### పూజల్లో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు పట్టణంలోని హరిహర క్షేత్రంలో కొలువుధీరిన అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి మహాపడిపూజ కార్యక్రమాన్ని అంగరంవైభవంగా నిర్వహించారు. సన్నిధానంలో అయ్యప్పస్వామి పడిపూజను పురస్కరించుకుని వందలాదిగా అయ్యప్ప మాలధారులతోపాటు కిటకిటలాడింది. అయ్యప్ప స్వాములతోపాటుగా భక్తజనం అశేషంగా రావడంతో హరిహర క్షేత్రప్రాంతమంత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పాల్గొని పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అయ్యప్ప పడిపూజలో బాగంగా గురుస్వాముల ఆలపించిన పాటలు, భజన కార్యక్రమంలో అయ్యప్పమాలధారులతో పాటు భక్తుల తన్మయత్వాన్ని పొందారు.

అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ ఎల్.కృష్ణ, ఆలయ మాజీ ఛైర్మెన్ కొప్పురావూరి భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.





# పరకాల సుందరీకరణపై రేవూరి ముద్రపడేనా..?

- ఇక్కడ లోతట్టు ప్రాంత సమస్య
- నిధులొచ్చిన చేయని అభివృద్ధి
- జంక్షన్ పనులు జామ్!

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల పట్టణాన్ని సుందరీకరిస్తామని నిధులు విడుదలైన అసంపూర్తి పనులు చేశారని జనం గత పాలకులపై ఆరోపణలు చేస్తున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఒక్కటే ఉందని, దామెర చెరువు నాలాలను కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని లోతట్టు ప్రాంత వాసులు విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో పరకాల సుందరీకరణపై రేవూరి ముద్రపడేనా అని జనం ఆశిస్తున్నారు. పరకాల పురపాలక సంఘం పరిధిలో నాలుగు కూడలిల వద్ద జంక్షన్‌ల నిర్మాణానికి నిధులు మంజూరైనాయి. దీంతో



పరకాలలోని భూపాలపల్లి రోడ్డు అంబేద్కర్ విగ్రహంతో జంక్షన్ ఏర్పాటు చేశారు. అలాగే మొగుళ్లపల్లి క్రాస్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు, వెల్లంపల్లి జంక్షన్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే పరకాలలోని ప్రధాన కూడలి అయిన బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ పనులు ప్రారంభం కాలేదు. దీని వెనుక గత అధికార పార్టీ నాయకుల కోసం ఆ పార్టీ అధినేత పనులు చేపట్టడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

నాలాల అక్రమణపై విచారణ చేపట్టాలి!

ప్రధానంగా పరకాలలో లోతట్టు ప్రాంతమైన శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలలో ఆ సమస్యలను పరిష్కరించాల్సిందని స్థానికులు కోరుతున్నారు. అక్రమణకు గురైన దామెర చెరువు అయిన తూములు నాలాలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆ నాలాల స్థానంలో డ్రైనేజీలను నిర్మించాలని కోరుతున్నారు. ఈ క్రమంలో పరకాల సుందరీకరణపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ముద్రపడేనా అని పరకాల ప్రాంత వాసులు ఆదేశిస్తున్నారు.

## మసీదు కమిటీ ఎన్నికల్లో 'స్టార్' గెలుపు

### - అధ్యక్షుడిగా 'గౌస్' ప్యానెల్

**పరకాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి నిర్వహించిన మసీద్ కమిటీ ఎన్నికల్లో పట్టణానికి చెందిన గౌసోద్దిన్ ప్యానల్ విజయం సాధించింది. శనివారం పట్టణంలోని జమా మసీదులో జిల్లా వక్ఫ్‌బోర్డు అధికార ఆధ్వర్యంలో బ్యాలెట్ పద్దతిన ఎన్నికలు నిర్వహించారు. బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించడం గమనార్హం. పరకాలలో మొత్తం 517 మాత్రమే ఓటు నమోదు చేసుకోవడం గమనార్హం. 442 ఓటర్లు తమ హక్కును వినియోగించుకోగా అందులో ఒక్క ఓటు చెల్లలేదు. ఈ క్రమంలో స్టార్ (నక్షత్రం) గుర్తుకు 2002 ఓట్లు రాగా విజయం సాధించింది. మిగతా ప్రత్యర్థులైన చార్మినార్ గుర్తుకు 164 ఓట్లు విమానం గుర్తుకు 76 ఓట్లు పోలైనాయి. దీంతో స్టార్ గుర్తు నుంచి పోటీ చేసిన గౌసోద్దిన్ ప్యానల్ విజయం సాధించినట్లు ప్రకటించారని ఆ ప్యానల్ సభ్యులు తెలిపారు.



బ్యాలెట్ పద్దతిన నిర్వహించిన ఎన్నికలకు సంబంధించి ప్రతిక ప్రకటన చేయకపోవడంతో చాలా మంది ఓట్లు నమోదు చేసుకోలేకపోయామని చెప్పడం గమనార్హం. కోర్టు ఆదేశాల అనంతరం వీరికి పదవీ బాధ్యతలను వక్ఫ్ బోర్డు సీఈవో అధికార పత్రం అందించనున్నారు.

# ఇల్లెందు వార్త

## కౌసల్య సేవలు మరువలేనివి ఎన్డీ



**ఇల్లందు, అర్బన్, డిసెంబర్17, ప్రభాతవార్త:**

గౌని కుటుంబానికి చెందిన గౌని కౌసల్య మృతి పార్టీకి తీరని లోటని ఎన్డీ రాష్ట్ర సహాయా కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని బొజ్జాయిగూడెంలోని అమె స్వగృహంలో కౌసల్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాలిలర్పించారు. ఈ సందర్భంగ సాధినేని మట్లాడుతూ, 50 ఏళ్ళుగా గౌని కుటుంబం పార్టీకి చేస్తున్న సేవ వెలకట్టలేనిదన్నారు. అలాంటి కుటుంబానికి చెందిన కౌసల్య ప్రగతిశీల మహిళా సంఘంలో పనిచేసి పార్టీ కోసం కష్టపడిందన్నారు. అమె మృతికి నివాళిలర్పించినవారిలో జనార్ధన్, జే సీతారామాయ్య, మోకాళ్ళ రమేష్, రాసుద్దీన్, నాగేశ్వరరావు, భద్రయ్య, మల్లేష్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్లబ్ కన్వీనర్‌గా రవిందర్‌యాదవ్



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ కన్వీనర్‌గా పి.రవిందర్‌యాదవ్‌ను క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్‌లుగా నట్‌రాజ్, సలీంలను నియమించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు క్లబ్‌కు సంబందించి తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయిల కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కన్వీనర్ రవిందర్‌యాదవ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సమాజంలో కీలక భూమిక పోషించేది పాత్రికేయులేనని అన్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం నూతన క్లబ్ కృషి చేస్తుందని అన్నారు. పాత్రికేయులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన అందరం కలసి సమిష్టిగా ముందుకెళ్తామని అన్నారు.

## మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం

**నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**


మతిస్థిమితం లేని ఓ మహిళపై వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని దస్తగిరిపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన కడవేండి కేదారి అనే వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడడంతో ఆ బాధితురాలు కేకలు వేసింది. కుటుంబ సభ్యులు బాధితురాలి వద్దకు వెళ్లేసారికి కేదారి పరారయ్యాడు. దీనిపై బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితున్ని పోలీసులు విచారించగా ఈ మహిళపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు నింధితుడు తెలిపినట్లు విశ్వాసనీయంగా తెలిసింది. ఇలాంటి సంఘటనకు పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు, మండల ప్రజలు డిమాండ్ చేశారు.

# దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** మండలంలో పలు దేవాలయాల్లో ఆదివారం భక్తులతో సందడి నెలకొంది. మండల పరిధిలోని వినాయకపురం గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయం, మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అతి పురాతన ఆలయం శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవస్థానంలో, మండల శివారులో వేంచేసి ఉన్న గుబ్బలమంగమ్మ తల్లి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు అమ్మవార్లకు కుంకుమ పూజలు చేసి మొక్కుబడులను చెల్లించుకున్నారు.

# అశ్వారావుపేట వార్త



# నర్సంపేటలో ఆటో కార్మికుల ఆందోళన





**నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త** నర్సంపేట పట్టణంలో నవ తెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకంలో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని వారి కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరంగల్ రోడ్డు కూడలిలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని మహాలక్ష్మి పథకానికి ఆటో కార్మికులు వ్యతిరేకం కాదు కానీ అదే సమయంలో ఆటోల మీదనే జీవనాధారం కొనసాగిస్తున్న డ్రైవర్లు రోడ్డున పడ్డారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రతి ఆటో కార్మికునికి నెలకు 15000 భృతి ఇవ్వాలని, ఆటో కార్మికుల పిల్లలకు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్ణయం తీసుకోకపోతే రాబోయే రోజుల్లో మరింత ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి గణేష్, పిండం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పెండ్యాల నర్సయ్య, అంజేపెల్లి రాజు, జిల్లా కమిటీ సభ్యులు పూజారి బాబు, శుభోదను సత్యం, వెంకన్న, నియోజకవర్గంలోని 20 అడ్డాల అధ్యక్షులు కర్ణాకర్, సాయి, సుధాకర్, రమేష్, శ్రీకాంత్, శ్రావణ్, యాకయ్య, శ్రీను, ఏకాంబ్రం రామకృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వృక్షాల తొలగింపు





**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రం అశ్వారావుపేటలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ప్రధాన సెంటర్‌లో గల భారీ వృక్షాలను ఆదివారం తొలగించారు. ఇటీవల రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీలకు గ్రీన్ సిగ్నల్ రాగా ప్రథమంలో కొంతమేర పనులు ప్రారంభించి చెట్లు కొన్ని వృక్షాలను, తాటిచెట్లను తొలగించారు. కాగా ఆదివారం ప్రధాన సెంటర్ భద్రాచలం రోడ్‌లో పొట్టిశ్రీరాములు విగ్రహం సమీపంలో ఓ భారీ వృక్షాన్ని తొలగించారు.

# పంటలను పరిశీలించిన అర్ధగణాంకశాఖ సంచాలకులు



**నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త** మండలంలోని లక్నెపెల్లి గ్రామంలో వానాకాలం సీజన్‌లో పంట కోత ప్రయోగంను రాష్ట్ర అర్ధగణాంక శాఖ సంచాలకులు జీ.దయానందం పరిశీలించారు. గ్రామానికి చెందిన పులేరావు రాజయ్య పొలంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఈ ప్రయోగంలో భాగంగా ఎకరానికి 24 కింటాళ్ల దిగుబడి వచ్చినది. పంటల దిగుబడి, వినియోగం, పంట పండించుటకు అయిన ఖర్చుల వివరములు సేకరించారు. ఇట్టి కార్యక్రమంలో సహాయ సంచాలకులు శ్రీ వెంకటరమణ, అర్ధగణాంక శాఖ హైదరాబాద్, ముఖ్య ప్రణాళిక అధికారి జీ.జీవరత్నం, ఉప గణాంక అధికారులు సీ.ప్రభాకర్, ఎం.వెంకట్రావు, మండల ప్రణాళిక గణాంక అధికారి పి.లక్ష్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి, కే.నవీన్ రైతులు పాల్గొన్నారు.

## వినాయకపురంలో కంటి వైద్య శిబిరం



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామంలోని లిటిల్ బర్డ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లోసంపూర్ణ కంటి పరీక్షలు డాక్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో పలువురికి కంటి సంబంధించి చికిత్సలు చేశారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు కంటిశిబిరంలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి ఘనంగా పూజలు



**నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త** స్థానిక పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో 23వ మండల పూజా మహోత్సవాలు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 32వ మహా అన్నదానంలో దాతలుగా బస్వరాజు మౌనిక, తాటిపేటి రవి అశ్విని, బకర సంపత్ రాధిక, తోట సాంబయ్య వనజలు ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదారప చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లోక్నానారాయణ, శింగిరికొండ వేణుగోపాల్, దొడ్డ వేణుగుప్త, మల్యాల రాజు, ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు అర్చకులు, గుమస్తాలు వంటశాల బృందం పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నష్టపోతున్నామంటూ ఆటో కార్మికుల ధర్నా

**చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తాము నష్టపోతున్నామంటూ మండల కేంద్రం చెన్నా రావుపేటలో ఆటో కార్మి కులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం ద్వారా ప్రయాణికులు ఆటోల వైపు రావడం లేదంటున్నారు. ఇందుకు నిరసనగా ఆటో డ్రైవర్లు ర్యాలీ కొనసాగించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకోసమే నప్పటికి తమ కుటుంబాలు వీదిన పడుతున్నా యన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమాన్ని మరిచిపోకూడదన్నారు. సంఘం అధ్యక్షుడు గుగులోతు బిక్షపతి, ఉపాధ్యక్షుడు వైనాల రాజేష్, కోశాధికారి కందిక శేఖర్, కార్యదర్శి జంగిలి సదయ్య, బందారి సత్యం, వంగపల్ల రాజు, దుండి రంజిత్, గాండ్ల రాజేందర్, సింగిరెడ్డి అనిల్, సంపత్, బిక్షపతి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి

**నెక్కొండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త** నెక్కొండ మండలంలోని గొట్లకొండ బడితండకి చెందిన నూతన దంపతులు గుగులోతు వెంకన్న- చందనలను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు, జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, అమీనాబాద్ సర్పంచ్ సిద్దన రమేష్, గజ్జి రాజు, గొట్లకొండ గ్రామ నాయకులు, కార్యకర్తలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కులమతాలకు అతీతంగా సమాజంలోని ప్రతి ఒక్కరు ప్రజాసేవ చేయాలి

### డీసీఎంసీ వైస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ ప్రభాతవార్త:**
కులమతాలకతీతంగా సమాజంలోని ప్రతి ఒక్కరు ప్రజాసేవ చేయాలని డీసీఎంసీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆడమ్స్ కాలేజీ ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్వాలను ముఖ్యఅతిధిగా ఆహ్వానించారు. సంఘం ఆధ్వర్యంలో కొత్వాలను మెమెంటో, శాలువా, బొకేలతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విజయం సాధించిన మహిళలకు కొత్వాల బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాటీల్లాడుతూ.. పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కొత్తగూడెం నియోజకవరగనం అభివృద్ధికై నిరంతరం పాటుపడతానని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గుగ్గిళ్ళ రామూర్తి, కార్యదర్శి ఆడెపు రమాకాంత్, కోశాధికారి దోమల కిషోర్, సంఘం ముఖ్య నాయకులు యర్రగుంట సాంబశివరావు, గుండు రవికుమార్, దానం నర్సింహారావు, మహిళా అధ్యక్షురాలు మనుపురి పద్మజ తదితరులు పాల్గొన్నారు.










## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు





**కారేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**
సింగరేణి మండల పాటి మీది గుంపు గ్రామపంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భుక్యా బిచ్చ నాయక్, రంగురాళ్ళ బోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ సీతారాములు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఆదివారం వారి దశదినకర్మలో పాల్గొన్న టిపిసిసి మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల మాజీ సర్పంచ్ భద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డ వెంకటేశ్వర్లు, వారి కుటుంబాల సభ్యులను పరామర్శించి కుటుంబాలకు భరోసా కల్పించారు అదేవిధంగా గాదెపాడు గ్రామంలో డీలర్ సూర్య కుమార్ తండ్రి సర్పంచ్ కేళుత్ స్వప్న, మామ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు ఈ కార్యక్రమంలో, భూక్యా శంకర్ ప్రసాద్ మోతిలాల్, హరి, తారాచంద్, గుగులోతు బాలకృష్ణ, సాంక్రియా, జామలా నాయక్, బన్సీ, వీరన్న, వీరస్వామి, ధరం సౌత్ సూర్య, బద్య, లక్ష్మీనరసు, బాసు కేలుతూ పంతులు, మోతులు, గోబ్రియా, సురేందర్, సూర్య కుమార్, సర్పంచ్ స్వప్న, కృష్టారెడ్డి భూక్య కాలియ, మంగీలాల్ పాల్గొన్నారు.

## పొంగులేటి దృష్టికి పోడు భూముల సమస్య

**లక్ష్మీదేవి పల్లి ప్రభాతవార్త:**
లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఆదివాసీ, గిరిజన, గిరిజనేతర రైతులు ఎదుర్కొంటున్న పోడు భూములు, పలు సమస్యలను త్వరితగా పరిష్కరింపజేసి వారందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో శ్రీనగర్ కాలనీ ఉపసర్పంచ్ లగడపాఇ రమేష్ చంద్ కలిసి వినతిపత్రం అందజేశారు. అతి త్వరలోనే పరిష్కారం చేస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.



# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమంపై, సమస్యల పరిష్కారంపై ధృష్టి సారించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడు ఆర్వి ప్రసాద్ విజ్ఞప్తి చేసారు. పెన్షనర్స్‌డే సందర్భంగా గూడూరులోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన పెన్షనర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి అమలు, డిఎ బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం వెంటనే ధృష్టి సారించి వాటి అమలు దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డుల ద్వారా విశ్రాంత ఉద్యోగులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు యూనిట్‌లోని పెన్షనర్లందరూ లైఫ్ సర్టిఫికెట్లను ట్రెజరీలో సకాలంలో అందించే విధంగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం గూడూరు యూనిట్ పరిధిలోని సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన విశ్రాంత ఉద్యోగుల ఆత్మశాంతి కొరకు సమావేశంలో మౌనం పాటించారు. సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రచార కార్యదర్శి టి రాములు, గూడూరు యూనిట్ అధ్యక్షుడు రావుల సత్యనారాయణతో పాటు చంద్రారెడ్డి, సాయిలు, జనార్ధన్, ఉప్పలయ్య, యాదగిరి, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతును ఓదార్చిన సర్పంచ్ నేతలు

**కారేపల్లి,డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



వైరా నియోజకవర్గ శసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు పాత కమలాపురం గ్రామానికి చెందిన కొత్త వెంకటేష్ ని ఆదివారం సర్పంచ్ సర్పంచ్ గుగులోత్ పద్మనాయక్ కాంగ్రెస్ నేతలు పరామర్శించి తాము అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారురెండు రోజుల క్రితం పంట సాగు కోసం మందు కొట్టే ప్రక్రియలో ఆ స్ప్రే కళ్ళల్లో పడడం వలన రెండు కళ్ళవి ఉన్న పైన పోర దెబ్బ తినడం వల్ల అనారోగ్యానికి గురైన పాత కమలాపురానికి చెందిన కొత్త వెంకటేష్ ని పని ద్వారా పరామర్శించారు వైద్య పరంగా తమ వంతు సహకారం అందిస్తామని బాధితునికి తెలిపారు ఈ కార్యక్రమంలో గుగులోతు మంగ్యా నాయక్, సింగరేణి మండల ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ మేదరి టోనీ, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు భీముడు, చందు నాయక్, స్థానికులు కోడిమల్ల నాగేశ్వరరావు, కోడిమల్ల వెంకటేశ్వర్లు, బానోత్ శ్రావణ్, కాటెం శ్రీనివాస్ మరియు పాడ వెంకన్న పాల్గొన్నారు.

## స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు గెలుపు

**గార్ల, డిసెంబర్17 ప్రభాతవార్త:**
మండల పరిధి మర్రిగూడెం సమీపంలో గల శ్రీవేటవెంకటేశ్వర స్వామి మినిస్టేడియంలో గార్ల బయ్యారం పోలీస్‌లు, జర్నలిస్టులకు ఆదివారం నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు గెలుపొంది ట్రోఫి అందుకున్నారు. ఈసందర్భంగా గార్ల బయ్యారం సిఐ బాబురావు మాటా్లడుతు క్రీడాపోటీలలో క్రీడాకారులకు గెలుపు ఓటమీలు సహజమేన్నారు. స్నేహపూర్వక వాతావరణం కలిగించడానికి గార్ల బయ్యారం పోలీస్‌లకు, జర్నలిస్టులకు క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని, తొలుత గార్ల, బయ్యారం మండలాల జర్నలిస్టులకు మధ్య జరిగిన మ్యాచ్‌లో 30పరుగుల తేడాతో గార్ల జర్నలిస్టుల జట్టు విజయం సాధించిందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో గార్ల, బయ్యారం ఎస్సైలు బానోత్ వెంకన్న, ఉపేందర్, జర్నలిస్టు, పోలీస్ జట్టు సభ్యులు తాళ్ళురి కొండల్‌రావు, మందుల వెంకటరమణ, తోడేటిరాము, సురేందర్, కృష్ణ, ఉపేందర్, శ్రీకాంత్, శాంతికుమార్, నరసింహరావు, శంకర్, జాన్‌ఖాన్, సోమయ్య, ప్రకాష్, శ్రీనివాసరావు, తరుణ్, శ్రీనివాస్, రమేష్, శ్యాం, మంగిలాల్, లిరుమలరావు, తదితరులున్నారు.



## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కృష్ణ

**గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
గూడూరు మండల ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకు న్నారు. మండలశాఖ అధ్యక్షుడిగా గూడూరుకు చెందిన తంగళ్ళపెల్లి కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా భానోతు హరి, ప్రధాన కార్యదర్శిగా దుర్గాల సోమశేఖర్, ఉపాధ్యక్షులుగా అజీజ్, రవూఫ్, సహాయ కార్యదర్శిగా సాంబయ్య, కోషాధికారిగా నవీన్, కార్య వర్గ సభ్యులుగా సోమనర్సయ్య, పొన్నం నర్సయ్య, సాంబ య్యలను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన ఆటో యూనియన్ మండలంలోని ఆటో యజమానులు, డ్రైవర్లకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని కమిటీ ప్రతి నిధులు తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా

## రాజకీయాల్లో గెలుపు ఓటమిలు సహజం

## ఆత్మీయ సమ్మేళనంలో ఎంపి పార్థసారథిరెడ్డి

**సత్తుపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ అధినేత, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తాను రాజకీయాల్లోకి వచ్చానని, తాను నియోజకవర్గంలో ప్రజల వెంట అండగా ఉంటానని, రాజకీయాల్లో గెలుపు, ఓటమిలు సహజమని హెట్రో డ్రగ్ అధినేత,రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని తన స్వగ్రామమైన కందుకూరులో నియోజకవర్గ స్థాయిలో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలలో నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఓటమి పాలైన తరువాత తొలిసారిగా నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ రాజకీయాల్లో జయ, అపజయాలు సహజమని, ఓటమిలో గెలుపును చూస్తూ ముందుకు వెళ్లాలని, తద్వారా రానున్న రోజులలో గెలుపే లక్ష్యంగా పని చేయగలుగుతామని కార్యకర్తలకు సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధిలో తన వంతు భాధ్యతగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు అన్ని మండలాలకు కావాల్సిన వనరులు ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజులలో కూడా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ పని చేస్తానని ఆయన అన్నారు. సండ్ర వెంకట వీరయ్య ఎలాంటి వ్యక్తి అనేది తాను దగ్గరగా చూశానని, ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కార్యకర్తలందరూ నిశ్వార్థంగా పని చేశారని, వారి గురించి ఎంత చెప్పినా తక్కువేనని మాజి ఎమ్మెలేక్య సండ్ర అన్నారు. ప్రతి కార్యకర్త ఎంతో కష్టపడి పనిచేశారని, దురదృష్ట వశాత్తు తాను ఓడిపోయానని, రాష్ట్రంలో కూడా అధికారాన్ని కోల్పోయామని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎన్నో విజయాలు సాధించిందని, అయినప్పటికీ కాంగ్రెస్ మనకన్నా బాగా పనిచేస్తారని ప్రజలు నమ్మి అవకాశమిచ్చారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్రం తెచ్చిన పార్టీగా బీఆర్ఎస్ ఎప్పుడు తెలంగాణ పక్షమేనని సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు,మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి ఎంపీపీలు దొడ్డా హైమావతి, పగుట్ల వెంకటేశ్వరరావు, లక్కినేని అలేఖ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలవెంకటరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, జెడ్పిటీసీలు చెక్కిలాల మోహన్‌రావు, రామారావు, కట్టా అజయ్ కుమార్, నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.






# మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

**పెనుబల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మండాలపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, మాజీ మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సోమరాజు శివరాం ప్రసాద్ (రామప్ప) మాతృమూర్తి సోమరాజు మధురబాబు మృతిచెందారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం సత్తుపల్లిలోని వారి నివాసానికి వెళ్ళి మధురబాయి పార్ధీవదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైట్ హౌస్‌ను తలపిస్తున్న గ్రంథాలయం

## రాష్ట్రంలోనే ఏకైక మ్రోడన్ గ్రంథాలయం ఇదే ...!

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

**సత్తుపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి పక్కన అధునాతన హంగులతో అమెరికా వైట్ హౌస్‌ను తలపించే విధంగా ఈ గ్రంథాలయాన్ని నిర్మించడం జరిగింది. హెట్రోడ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి ఈ నియోజకవర్గ వాస్తవ్యుడు కావడం, ఈ గ్రంథాలయ సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొని విద్య ద్వారా ఈ స్థాయికి ఎదిగిన తాను ఈ ప్రాంత వాసిగా తాను పుట్టిన పురిటిగడ్డ రుణం తీర్చుకోవాలని తన సొంత సొంత నిధులు రూ. 2 కోట్లతో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఈ గ్రంథాలయాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించారు. ఈ గ్రంథాలయం ద్వారా విద్యార్థినీ, విద్యార్థులు, యువతీ, యువకులు, రిటైర్డు ఉద్యోగులు, అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు విజ్ఞానాన్ని అందించే గొప్ప గ్రంథాలయంగా వెలుగొందే విధంగా ఈ నిర్మాణాన్ని చేయడం జరిగింది.

ఈ భవన నిర్మాణం కింద ఓపెన్ హాలు,పైన మరియు 2 అంతస్థులలో నిర్మించిన ఈ భవంలో పత్రికలు,పుస్తకాలను రీడర్స్ చదువుకోవడానికి అద్భుతమైన ఫర్నీచర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రంథాలయం నుండి ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ అవకాశాన్ని కల్పించి విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకునే విధంగా దీన్ని అనుసంధానం చేయడానికి డిజైన్ చేశారు. ఎంతో మహోన్నతమైనటువంటి ఆశయంతో రాష్ట్రంలో ఎక్కడా ఎలా నిర్మించిన అధునాతన గ్రంథాలయం భవిష్యత్‌లో విద్యార్థులకు, యువతకు విజ్ఞానాన్ని అందించి వారి భవిష్యత్‌కు నాంది పలకనుందని రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి ఆలోచన. ఈ గ్రంథాలయ నిర్మాణానికి నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రోత్సాహంతో రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ముందుకు వచ్చి దీని నిర్మాణానికి నాంది పలికారు. 6 నెలల వ్యవధిలోనే అన్ని హంగులతో నిర్మించినటువంటి నూతన గ్రంథాలయాన్ని ఆదివారం రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, తండ్రి బండి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మరియు ఎంపి పార్థసారథి రెడ్డిలు నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించి జిల్లా గ్రంథాలయ అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్రావు, జెడ్పిటిసి కె. రామారావు, పట్టణ ప్రముఖులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, కొత్తూరు ప్రభాకర్‌రావు, దాసరి ప్రభాకర్‌రెడ్డి, మాధురి మధు తదితరులు పాల్గొన్నారు.








# వసతిగృహ విద్యార్థులకు ప్రేరణ తరగతులు




**సత్తుపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** రీడింగ్ అనేది పరీక్షల సమయంలో అవసరం కోసం మాత్రమే చదవడం కాదని, చదవడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవాలని వ్యక్తిత్వ వికాస బోధకలు,విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ఉన్నతంగా ఎదగడం, ఉత్తమ మార్కులు సాధించడం ఎలా అనే అంశంపై మోటీవేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడ్రగ్‌గా ఉండటం అంటే చిరిగి పోయిన కొత్త జీన్స్ ధరించడం కాదు, క్రమ శిక్షణ అంటే స్వేచ్ఛను కోల్పోవడం కాదు, చదవడం మానేసిన వారు కొత్త సబ్జెక్టు నేర్చుకోలేరని అన్నారు. కాదుగతంలో చదువుకొని వర్తమానంలో చదవకపోతో భవిష్యత్‌లో చదువుకున్న నిరక్ష్యరాశ్యులుగా మిగలాల్సి చీ వస్తుందని సూచించారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, అసిస్టెంట్ సోసల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, పెనుబల్లి,వేంసూరు, కల్లూరు మండలాలకు చెందిన వసతిగృహాల సంక్షేమ అధికారులు వెంకటేశ్వరరావు, కృష్ణ, దారుగ, బి. శ్రీనివాస్, పదవతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో పంచలోహ విగ్రహముల వితరణ





**కల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

కల్లూరు పెద్ద చెరువు కట్ట మీద వేంచేసియున్న శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీకాంత్ మోక్ష లక్ష్మి భక్తులు కూర్చుండటానికి రెండు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఆలయమునకు మెట్లపై ఎక్కుటకు భక్తుల సౌకర్యార్థం కొరకు నరహరిశెట్టి అమితా ప్రియదర్శిని, మురళీ స్టీల్ రైలింగ్ ఏర్పాటు చేశారు. మంచాల రత్నం, భారతి కళ్యాణం చేయుటకు సుమారు రూ. 52 వేలు విలువ చేసే పంచలోహ విగ్రహములు భక్తితో దేవస్థానానికి సమర్పించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయమునకు వాసాల శ్రీస్వాతి, శ్రీనివాస్ స్వామివారికి మకర తోరణం భక్తితో సమర్పించారు.

# జర్నలిస్టు కుటుంబానికి నాయకుల అభినందన

**కేసముద్రం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

పట్టణంలోని కిష్టాపురం ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వేల్పుల రాజేశ్వర్, లక్ష్మీప్రసన్న దంపతుల నూతన గృహప్రవేశ వేడుక సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వారిని అభినందించారు. ఆదివారం రాజేశ్వర్ నూతన గృహంలో నిర్వహించిన ఈ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు దామరకొండ నవీన్, చిలు వేరు సమ్మిగౌడ్‌లు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కామేపల్లిలో కన్నుల పండుగగా గోల్డెన్ జూబ్లీ వేడుకులు

**50 ఏళ్లకు ఒకే వేదిక పైకి వచ్చిన పూర్వ విద్యార్థులు**

**నాటి గురువు నరసింహారావుకు ఘన సత్కారం**

**పాఠశాల పురోభివృద్ధికి పాటు పడతామని స్పష్టీకరణ**

**ఒకే వేదిక పైకి పూర్వ విద్యార్థులను తీసుకురావడం ఆనందంగా ఉంది : కడవెండి శ్రీనివాస్**

**కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. 1974-75 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 50 ఏళ్లకు ఒకే వేదిక పైకి వచ్చి తాము చదువుకున్న పాఠశాలలోనే కలిసికట్టుగా ఆనందోత్సావంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరువుకున్నారు. చాలాకాలం తర్వాత కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. వ్యక్తి గత పరిచయం, కుటుంబ పరిచయం జరుపుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులు కుటుంబాలతో సహా బ్రేక్ఫాస్ట్ చేసుకుని మధ్యాహ్నం భోజనం కలిసి చేసి అప్పటి మాస్టర్ నరసింహారావుకు పూలతో స్వాగతం పలుకుతూ, దుస్సాలువతో ఘనంగా సన్మానించుకోవటం జరిగింది ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు శైలజ ని కూడా సన్మానించడం జరిగింది. గోల్డెన్ జూబ్లీ వేడుకల ద్వారా 50ఏళ్లకు పూర్వ విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి కార్యక్రమంను విజయవంతం చేసిన వారిలో కడవెండి శ్రీనివాస్, రాయల సత్యనారాయణ, గోవిందం రామకృష్ణ, కామ సర్వయ్య, తడికమల్ల బిక్షమయ్య, శ్రీ రంగం మాధవరావు, నల్లమోతు కోటేశ్వరరావు ఉన్నారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు కుటుంబాలతో వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత జీవన విధానాన్ని కూడా చేస్తున్న వృత్తులను బట్టి ఒకరిని మరొకరు అడిగి తెలుసుకుని ఆత్మీయతను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ప్రముఖ సామాజిక వేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ పాల్గొన్నారు. కాగా పాఠశాల పురోభివృద్ధికి పాటు పడతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఐదు దశాబ్దల తరువాత ఒకే వేదిక పైకి స్నేహితులను తీసుకురావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని పాతలింగాలకు చెందిన కడవెండి శ్రీనివాస్ అన్నారు.








# పాస్టర్ ప్రభుదాస్ దంపతులను ఘనంగా సన్మానించిన మల్లి బాబు యాదవ్



**కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విజయం కోసం విశేష కృషి చేసిన కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన పాస్టర్ ప్రభుదాస్ ( దొడ్డిగర్ల కోటయ్య) ను పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకునే మంచి వ్యక్తి ప్రభుదాస్ కి సన్మానం చేయడం చాలా సంతోషకరంగా ఉందని, ఈ రాష్ట్రానికి మంచి జరగాలని, కాంగ్రెస్ పార్టీ గెలవాలని తన బాధ్యతగా భావించి, ప్రతి ఒక్కరిని చైతన్యపరచారని ప్రభుదాసు దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ గెలుపు కోసం, పార్టీ అధికారంలో రావడం కొరకు ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విజయం కొరకు ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో పాస్టర్ ప్రభుదాస్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించటం అభినందనీయమున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షలు మేకల మల్లికార్జునరావు, బానోతు నరసింహ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు ప్రభుదాస్ దంపతులను సన్మానించారు.

# ఆదర్శ రైతులను తిరిగి విధులలోకి తీసుకోండి

**ప్రజావాణిలో సిఎం రేవంత్‌రెడ్డికి ఆదర్శరైతు సంఘం నేతలువినతి**

**నేలకొండపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ఆదర్శ రైతులను తిరిగి విధుల లోకి తీసుకోవాలని ఆదర్శ రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోదానం వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇటీవల హైదరాబాద్ నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదర్శ రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోదానం వెంకటరెడ్డి నాయకత్వంలో ఆదర్శ రైతులు కల్సి వినతిపత్రం అందచేసారు. దీంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆదర్శ రైతులను తిరిగి నియమించే విషయంను త్వరలో ప్రకటిస్తామని సానుకూలంగా తెలిపారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం డాక్టర్ స్వామినాధన్ సూచన మేరకు రైతులకు ప్రభుత్వానికి వారధిగా పని చేసేందుకు ఆదర్శ రైతులను వెయ్యి రూపాయల గౌరవ వేతనం చెల్లించే విధంగా నియామకం చేసారని చెప్పారు. ఆతర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదర్శ రైతులను విధుల నుంచి తొలగించిందని వారు చెప్పారు. అప్పటి నుంచి ఆదర్శ రైతులను విధులలోకి తిరిగి తీసుకోవాలని పోరాటం చేస్తున్నట్లు వారు చెప్పారు. 2023లో ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదర్శ రైతులను తిరిగి విధులలోకి తీసుకుంటామని హామీ ఇచ్చిన విషయంను వారు ఈ సందర్శంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గుర్తు చేయడంతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోదానం వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు కందగట్ల సైదులు, ప్రధాన కార్యదర్శి ఆళ్ళ పాపిరెడ్డి, సంఘం రాష్ట్ర నాయకులు దేవరశెట్టి వెంకటేశ్వర్లు, ఎస్‌కే. నబీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మండల ఆదర్శ రైతు సంఘం అధ్యక్షుడు మక్తాల రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పెద్దపాక ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి నోచిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబంకు పొంగులేటి ఆర్థిక సహాయం




**నేలకొండపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** రాజేశ్వరపురం గ్రామంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు సంగేపు నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ సమాచారం తెల్సిన వెంటనే రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుడు నాగేశ్వరరావు కుటుంబానికి రూ. 5వేలు నగదు ఆర్థిక సహాయంను పంపారు. ఈ నగదు ఆర్థిక సహాయంను కాంగ్రెస్ నాయకులు ఎర్రబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు అందచేసారు.

# అయోధ్యపురం చెరువుకు అన్నపూర్ణ ఎత్తిపోతల నీరు

**యాసంగి పంటకు పాకాలవాగు జలాలు**

**గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త** యాసంగి పంటల కోసం సాగునీటిని సిద్ధం చేసుకునేందుకు ఆ గ్రామ రైతులు తమ కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. తమ గ్రామ పెద్ద చెరువులో జల కళ తేవడంకోసం కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసుకున్న ఎత్తిపోతల పథకాన్ని ఉపయోగంలోకి తెచ్చుకున్నారు. కోట్లాది రుపాయల ప్రభుత్వ ధనంతో పదేళ్ల క్రితం గూడూరు సమీపంలోని పాకాలవాగు వద్ద ఏర్పాటు చేసుకున్న ఎత్తిపోతల పథకాన్ని ప్రతియేటా యాసంగి సాగుకు వినియోగించుకున్నట్టుగానే ఈసారి కూడా పాకాలవాగు నీటిని తమ గ్రామ చెరువులోకి మళ్లింపు చేసే కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. కేసముద్రం రోడ్డులో ఉన్న నెక్కొండ మార్కెట్ గిడ్డంగి సమీపంలో పాకాలవాగు ఒడ్డున పదేళ్ల క్రితం రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ నిధులతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఇందుకొరకు పవర్‌హౌజ్, మూడు కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణం చేపట్టారు. దీని ద్వారా ప్రతి సంవత్సరం యాసంగి సాగు సమయంలో అయోధ్యాపురం గ్రామ చెరువులోకి వాగు నీటిని మళ్లిస్తారు. ఈ చెరువు పరిధిలోని ఆయకటుదారులందరితో కమిటీ ఏర్పాటు చేసి అన్నపూర్ణ ఎత్తిపోతల పథకం పేరుతో దీనిని నిర్వహిసువస్తున్నారు. ఈ క్రమంలో ఈ యాసంగి సాగుకు కూడా అయోధ్యాపురం చెరువులోకి ఎత్తిపోతల ద్వారా నీటిని మళ్లించే ప్రక్రియ చేపట్టారు. ఇందుకొరకు వారం రోజుల నుండే కార్యాచరణ ప్రారంభించిన కమిటీ పవర్‌హౌజ్ ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలిగించి, మోటార్లు పని చేసే విధంగా ఏర్పాట్లు చేసుకొని ఆదివారం ఎత్తిపోతలను ప్రారంభించారు. ఎత్తిపోతల నిర్వహణకు కమిటీ సభ్యులందరూ కలిసి ఒక్కరికే ఇటీవల భాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. ఎత్తిపోతల ద్వారా పెద్ద చెరువులోకి నీరు చేరడంతో రైతులు ఆనందంతో చెరువు వద్దకు చేరుకొని పసుపుకుంకుమలు చల్లి హర్షం వ్యక్తం చేసారు.





# ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ హాజరుకావాలి

**అదనపు కలెక్టర్ డా.రాంబాబు**

కొత్తగూడెం, ప్రభాతవార్త : నేడు ఉదయం 10.30 గంటలకు ఐసీడీఎస్ కార్యాలయంలో జరగనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని అదనపు కలెక్టర్ డా.రాంబాబు తెలిపారు. ప్రజలు వారికి సంబంధించిన సమస్యలపై లిఖితపూర్వకంగా ధరఖాస్తును అందజేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఫిబ్రవరి నెలాఖరులోగా అదనపు వంతెన నిర్మాణ పనులు పూర్తిచేయాలి






**-బ్రిడ్జి నిర్మాణ పనుల జాప్యంపై మంత్రి తుమ్మల ధ్వజం**
**-తక్షణమే పనులను ప్రారంభించాలని ఆదేశం**
**-భద్రాచలం గోదావరి వద్ద అదనపు బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం వద్ద అదనపు వంతెన నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహాకారాల శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం వద్ద వంతెన పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని, వేగవంతం చేయాలని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి తాను 2015లో శంకుస్థాపన చేస్తే నేటి వరకు పనులను సాగదీస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణమే పనులను ప్రారంభించాలని తెలిపారు. దేవస్థానానికి దేశ, విదేశాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని భద్రాలం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు మోడల్ డివైడర్లు, ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదికారులను సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం నుండి జగదల్పూర్ వరకు రహదారి పరిస్థితులను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముసలిమడుగు వద్ద వంతెన వెడల్పు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి మట్టి దొరకడం లేదని సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని సమకూర్చుకోవాలని చంద్రమండలం నుండి తీసుకొస్తారా అంటూ ప్రశ్నించారు. పనుల జాప్యంపై మూడు సార్లు తొలగించినప్పటికి మీలో మార్పు రాలేదని చెప్పారు. పనులను జాప్యం చేయడం తగదని చెప్పారు. 2015లో తాను, గడ్కరీ శంకుస్థాపన చేశామని, అప్పటి నుండి అప్పటి వరకు పనులు జరుగుతూనే ఉ న్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు పనులు చేయాల్సి న సమయం ఆసన్నమైందని, ఇంకా జాప్యం చేయకుండా యుద్ద ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు. రూ.90 కోట్లు మంజూరు చేశామని, వాటిలో రూ.64 కోట్లు విడుదల కాగా రూ58 కోట్లు పనులు పూర్తి చేశామని, ఇంకా రూ.7కోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయని సైట్ ఇంజనీర్ తెలిపారు. వంతెనతో పాటు రెండు వైపులా అప్రోచ్ రహదారి పనులు చేపట్టాలని తెలిపారు. పిలర్స్ పూర్తి అయ్యాయి కాబట్టి ఇంకా పనుల్లో జాప్యం చెయొద్దని చెప్పారు.

సంబంధిత అధికారులు, ఏజన్సీ సమగ్ర నివేదికలతో కలెక్టర్ కార్యాలయానికి రావాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ డా.వినీత్, అదనపు కలెక్టర్ డా.రాంబాబు, ఎన్‌హెచ్ ఈఈ యుగేందర్, ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆర్డీవో మంగీలాల్, ఎన్‌హెచ్ డీఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మలకు కలెక్టర్, ఎస్పీల ఆహ్వానం

**కొత్తగూడెం, డిసెంబర్ 17 – ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యవసాయ, మార్కె టింగ్, సహకార శాఖల మం త్రి తుమ్మల నాగేశ్వ రరావు ఆదివారం ఉదయం ఐటీసీ విశ్రాంతి భవనానికి చేరుకు న్నారు. ఈ సందర్భ ంగా ఆయనకు జిల్లా కలెక్టర్ ప్రియా ంక ఆల, ఎస్పీ వినీత్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. జిల్లాలో జరుగుతున్న అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి సమీక్షించారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలి





**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ వార్డులలో పేషంట్లకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. బాలింతలతో మాట్లాడి వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. పేషంట్లకు పెట్టే భోజనం ఎలా అందుతున్నది, ఎలా ఉందని వైద్యులు, సిబ్బంది విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకులతో మాట్లాడి సేవలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్ సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదవారు ఎక్కువగా వస్తారని, మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచాలన్నారు. ప్రభుత్వం వైద్యానికి ప్రాధాన్యతనిచ్చి, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
వేంసూరు,
ఏన్కూరు
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364